జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 27 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 111 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ద్వాదశి - 22:25:07 వరకు నక్షత్రంవిశాఖ - 19:16:51 వరకు కరణంబవ - 09:17:01 వరకు, బాలవ - 22:25:07 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధ - 11:38:20 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

### ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు రాజీనామా !

న్యూఢిల్లీ,జూన్26(ప్రజాజ్యోతి): సిట్ దర్యాప్తు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో అయోధ్య రామ మందిర కానుకల చోరీ కేసు మరింత ముదిరింది. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పుడు

మిగతా1 2లో..

## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

### ఎన్నికల సంఘం కీలక ప్రకటన

న్యూఢిల్లీ,జూన్26(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాస్‌పోర్ట్ పాత్రపై కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఒక ముఖ్యమైన వివరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్న లేదా ప్రస్తుతం వివరాలను సవరించుకోవాలన్నా అవసరమైన 12 రకాల

మిగతా 2లో..

# ఊహాకందని విషాదం

## వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం!

- వెనిజులాలో శక్తివంతమైన భూకంపాలు
- రాజధాని కారకాస్‌లో భారీ విధ్వంసం
- కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ చర్యలు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం

లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు.



కారకాస్, జూన్26(ప్రజాజ్యోతి): లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు



మిగతా 2లో..

## 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

- క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య
- ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ
- భవన శిథిలాల కింద అనేక మంది!?
- వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
- సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు

2 లో

## తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
- జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం



హైదరాబాద్, జూన్26(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని

మిగతా 12లో..

## రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

- సిఎంఓ నుంచి అజిత్ రెడ్డి ఔట్
- కొత్తగా ఇన్వెస్ట్ తెలంగాణ సివివోగా నియామకం
- సిఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- జిఎడి ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్



హైదరాబాద్,జూన్ 26(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను

మిగతా 12లో..

## ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
- ప్రజల జీవన ప్రమాణాల పెంపు
- డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
- డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ



న్యూఢిల్లీ,జూన్26(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి


మిగతా 12లో..

### 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారత్..

## సాధనే లక్ష్యం

### డ్రగ్స్ ఫ్రీ భారత్ లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలి

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపు



న్యూఢిల్లీ,జూన్26(ప్రజాజ్యోతి): వచ్చే 2047 నాటికి మాదక ద్రవ్య రహిత భారత్ (డ్రగ్స్ ఫ్రీ భారత్) సాధనే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,పోలీసు ఉన్నతాధికారులు,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర విభాగాల అధికారులతో నార్కో కోఆర్డినేషన్ పై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి

మిగతా 12లో..

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

- ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి
- ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని

మిగతా 12లో..

## సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్, జూన్26(ప్రజాజ్యోతి): భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రస్తావించిన ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ

మిగతా 12లో..



### తులం బంగారాం కాదు..

## ఇనుము కూడా ఇవ్వలే


### కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విసుర్లు

వికారాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా పరిగిలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా పథకాలేవీ తేలేదన్నారు. రూ.12వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని.. విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన రేవంత్.. కనీసం లక్షాధికారులను చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వదని ఎద్దేవా చేశారు.

## మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు వర్తించవు

### ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనవి

### సంచలన తీర్పు వెల్లడించిన మద్రాస్ హైకోర్టు



మద్రాస్, జూన్26(ప్రజాజ్యోతి): మతం మార్పిడులు, రిజర్వేషన్ల ప్రయోజనాలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఇతర వెనుకబడిన వర్గాల నుండి ఇస్లాం మతంలోకి మారిన వారికి "వెనుకబడిన తరగతి ముస్లిం" కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ పూర్తిగా కొట్టివేసింది. 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం... వెనుకబడిన తరగతి ), అత్యంత వెనుకబడిన తరగతి ,

మిగతా 12లో..

# సంపాదకీయం

## వెనిజువెలా విలయం !

పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జాపన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది. ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

# ఊహాకందని విషాదం

మొదటిపేజీ తరువాయి..

రించుకున్నారు.రాజధాని కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలలో అనేక భవనాలు కూలిపోయినట్లు నివేదికలు వెలువడ్డాయి.



సహాయక బృందాలు వెంటనే రెస్క్యూ, పునరావాస చర్యలను ప్రారంభించాయి. చకావో ప్రాంతం నుంచి కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీశారు.ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడినట్లు నిర్ధారించారు. పదిహేను మంది ఇంకా గల్లంతయ్యారు. స్థానిక అధికారులు సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అంతర్జాతీయ సహాయం కోరతామని అన్నారు.యుఎస్ జియోలాజికల్ సర్వే తన ప్రాథమిక అంచనాలో, విస్తృత ప్రాణనష్టం, అపారమైన విధ్వంసం సంభవించవచ్చని పేర్కొంది. మృతుల సంఖ్య లక్ష వరకు ఉండవచ్చని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే, మొత్తం మరణాలు, గాయపడిన వారి సంఖ్యను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు.ముందస్తు జాగ్రత్త చర్యగా మైకేటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. పలు పాఠశాలలను మూసివేశారు. అయితే, చమురు ఉత్పత్తికి గానీ, ఇంధన మౌలిక సదుపాయాలకు గానీ పెద్ద నష్టం జరిగినట్లు నిర్ధారణ కాలేదు.వెనిజులా కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే చోట ఉంది, అందువల్ల అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ఏడాదిలో ఒకసారైనా పెద్ద భూకంపం సంభవించే ప్రమాదం ఉంది.మార్చి 26, 1812న, కారకాస్, మెరిడాలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ సమయంలో వెనిజులా స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. ఖూ+ూ ప్రకారం, ఈ భూకంపంలో సుమారు 30 వేల మంది మరణించారు. దేశ చరిత్రలోనే అత్యంత వినాశకరమైన భూకంపంగా దీనిని పరిగణిస్తారు.1967 జూలై 29న కారకాస్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. దాదాపు 200 నుంచి 300 మంది మరణించారు. దీని తర్వాత, దేశంలో భవన నిర్మాణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.

## 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

- క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య
- ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ
- భవన శిథిలాల కింద అనేక మంది!?
- వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
- సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు



కారకాస్, జూన్26(ప్రజాజ్యోతి): దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతి చెందినట్లు వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికితీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి. అధికారుల సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40 వేల మంది ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి అక్కడి పరిస్థితి దయనీయంగా మారింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల వివరాల ప్రకారం, లా గువేరాలో 100కు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించడం, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టంగా మారిందని వారు తెలిపారు.

భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా నేలమట్టమైనట్లు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో తమ దేశానికి అండగా నిలిచిన ప్రపంచ దేశాలకు డెల్సీ రోడ్రిగ్స్ కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో సహాయక చర్యల్లో భాగస్వాములవుతున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ దేశాలు చూపుతున్న సంఘీభావం తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందని ఆమె అన్నారు.భూకంపం అనంతరం సమాచార మార్పిడిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. అత్యవసర సమాచారాన్ని ప్రజలకు త్వరగా చేరవేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలాలో 'ఎక్స్' సామాజిక మాధ్యమ వేదికను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024లో అప్పటి ప్రభుత్వం ఈ మైక్రోబ్లాగింగ్ వేదికపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, వెనెజువెలాకు అంతర్జాతీయంగా భారీగా సహాయం అందుతోంది. అమెరికా 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని పంపనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు తెలిపింది. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలు కూడా వైద్య బృందాలు, సహాయక సిబ్బంది, అత్యవసర సామగ్రిని పంపేందుకు ముందుకొచ్చాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని సజీవంగా రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రభుత్వం, బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతోంది.

# పాఠశాలలు, పిల్లలపై దాడులు ఉపేక్షించం

### ఐరాసలో గళమెత్తిన భారత ప్రతినిధులు

న్యూఢిల్లీ,జూన్26(ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ప్రాంతాల్లో నలిగిపోతున్న పిల్లలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సరిహద్దుల్లో యుద్ధాలు, అంతర్గత ఘర్షణల సమయంలో పాఠశాలలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేవారిని వదిలిపెట్టొద్దని, చట్టం ముందు నిలబెట్టాలని భారత్ పేర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా భారత్ ఈ మేరకు స్పష్టం చేసింది. కేవలం పిల్లలకు రక్షణ కల్పించడం మాత్రమే సరిపోదని, వారిపై అఘాయిత్యాలకు ఒడిగట్టే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించినప్పుడే ఆ రక్షణకు పూర్తి అర్థం చేకూరుతుందని నొక్కి చెప్పింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ భద్రతా మండలిలో జరిగిన "సంఘర్షణల ప్రభావితమైన పిల్లల విద్యా సంరక్షణ – నిబంధనల అమలు" అనే అంశంపై జరిగిన చర్చలో పాల్గొని ఆయన మాట్లాడారు. యుద్ధాలు, అంతర్గత కలహాల వల్ల తీవ్రంగా నష్టపోయేది భవిష్యత్తు తరమైన పిల్లలేనని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. భీకర ఘర్షణల సమయంలో కూడా విద్య అనేది పిల్లల ప్రాథమిక హక్కుగా కొనసాగాలని, దీన్ని ఏ శక్తీ హరించలేదని పర్వతనేని హరీశ్ స్పష్టం చేశారు. సమాజంలో శాశ్వత శాంతిని స్థాపించడంలో విద్య అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని, సాయుధ పోరాటాల్లో పిల్లల ప్రాణాలను కాపాడటానికి, వారి విద్యా హక్కును రక్షించడానికి భారతదేశం ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. పాఠశాలలపై బాంబుల వర్షం కురిపిస్తూ, బాల్యాన్ని చిదిమేస్తున్న శక్తుల పట్ల అంతర్జాతీయ సమాజం కఠినంగా వ్యవహరించకపోతే మానవాళికే ముప్పని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హక్కుల ఉల్లంఘనలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన స్థాయికి చేరుకున్నాయని భారత్ గుర్తుచేసింది. ఈ మేరకు ఇటీవల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సమర్పించిన నివేదికలోని గణాంకాలను ప్రస్తావించింది. ఈ నివేదికలోని గణాంకాలు అంతర్జాతీయ సమాజపు సామూహిక వైఫల్యానికి అద్దం పడుతున్నాయని విచారం వ్యక్తం చేసింది. కేవలం ఒక సంవత్సర కాలంలోనే పిల్లలపై ఏకంగా 38,558 తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయని ఐరాస నివేదిక చెబుతోంది. వీటివల్ల ప్రపంచవ్యాప్తంగా 24,174 మంది పిల్లలు ప్రత్యక్షంగా నష్టపోయారు. ఇందులో 15,493 మంది బాలురు, 7,990 మంది బాలికలు ఉండగా, మిగిలిన వారి వివరాలు లభ్యం కాలేదు.



ఐక్యరాజ్యసమితి ఈ రికార్డులను సేకరించడం ప్రారంభించిన తర్వాత, ఇంత భారీ సంఖ్యలో పిల్లలు హింసకు గురికావడం ఇదే మొదటిసారి. యుద్ధాలు, అంతర్గత కలహాలు జరిగే ప్రాంతాల్లో పిల్లలపై ఒకటి కంటే ఎక్కువసార్లు జరుగుతున్న దాడుల సంఖ్య కూడా ఏటా పెరిగిపోతోందని నివేదిక చెబుతోంది. యుద్ధ నిబంధనలను, అంతర్జాతీయ మానవతా చట్టాలను ఆయా పక్షాలు తుంగలో తొక్కుతున్నాయని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే, కేవలం ఒక్క ఏడాదిలోనే పాఠశాలలు, విద్యాసంస్థలపై జరిగిన దాడుల సంఖ్య 44 శాతం పెరిగాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 47.3 కోట్ల మంది పిల్లలు అంటే ప్రపంచంలోని ప్రతి ఆరుగురిలో ఒకరు యుద్ధ వాతావరణంలో బతుకుతున్నారు లేదా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వలసపోతున్నారని ఐరాస నివేదిక చెప్పింది. వీరిలో 8.5 కోట్ల మందికి పైగా పిల్లలకు అసలు చదువుకునే భాగ్యమే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది పిల్లల భవిష్యత్తును మాత్రమే కాదని, ఆయా దేశాల భవితవ్యాన్ని కూడా నాశనం చేస్తోందని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ బలగాలే బాధ్యతారహితంగా ఆసుపత్రులు, పాఠశాలలపై దాడులకు కారణమవుతున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. ఈ సంక్షోభ పరిస్థితుల్లో పిల్లల రక్షణ కోసం భారత్ కొన్ని పరిష్కార మార్గాలను సూచించింది. ప్రతి దేశంలోనూ పిల్లల విద్యా హక్కును కాపాడటంలో ఆయా ప్రభుత్వాలదే ప్రాథమిక బాధ్యత అని ఐరాస వేదికపై భారత్ స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత్ సాధించిన ప్రగతిని హరీష్ పర్వతనేని వివరించారు. భారతదేశంలో 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించేలా 'విద్యా హక్కు'ను రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కుగా మార్చినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు, పేద పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను చేర్చడానికి భారత్ సాంకేతికతను అందిపుచ్చుకుందని, ఇందులో భాగంగానే దేశంలో 'దీక్ష' అనే జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను విజయవంతంగా నడుపుతోందని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పాఠశాలలు మూతపడినప్పుడు ఈ డిజిటల్ విద్య ఎలాగైతే కోట్ల మంది పిల్లల చదువులను కాపాడిందో, అదే విధంగా యుద్ధాలు, ఘర్షణల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లోని పిల్లలకు విద్యను అందించడానికి డిజిటల్ లెర్నింగ్ ఒక అద్భుతమైన వంతెనలా ఉపయోగపడుతుందని భారత్ ప్రపంచానికి దిశా నిర్దేశం చేసింది. భారతదేశం కేవలం తన దేశ సరిహద్దులకే పరిమితం కాకుండా, పొరుగు దేశాలలోని శరణార్థులు, అంతర్గతంగా నిరాశ్రయులైన కుటుంబాల పిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడుతోందని హరీశ్ స్పష్టం చేశారు. యుద్ధం వల్ల సర్వస్వం కోల్పోయిన పొరుగు దేశాల్లో విద్యా మౌలిక వసతులను నిర్మించడం, పాఠశాలలను పునర్నిర్మించడం, యువతకు ఉపాధి కల్పించే వృత్తి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయడంలో భారత్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటూ తన బాధ్యతను చాటుకుంటోందని భద్రతా మండలి వేదికగా భారత్ ప్రకటించింది.

## తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిందే

### లేకుంటే మరో ముల్కీ ఉద్యమం తప్పదు
### మాజీ ఉద్యోగ సంఘాల నేత దేవీప్రసాద్ హెచ్చరిక

హైదరాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని బిఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్ అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మరోసారి ముల్కీ ఉద్యమం వచ్చే అవకాశముందని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత భుజంగ రావు , టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ , బీసీ కమిషన్ మాజీ సభ్యురాలు ఉపేంద్ర చారితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ కొత్తకొత్త నిబంధనలు తీసుకు రావడం వల్ల తెలంగాణ యువతకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 3 యేండ్లు తెలంగాణ రాష్ట్రంలో బీటెక్ : బి।ఇ౹ర చదివితే స్థానికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణలో బీటె క్పూర్తి చేసిన ఇతర రాష్ట్రాల వారు మొత్తం స్థానికులుగానే



భావించాల్సి వస్తుందని వెల్లడించారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన పల్లా నిషాంత్ కేసు తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుందన్నారు. తీర్పు ఇచ్చిన జడ్జిని తప్పు పట్టడం లేదని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన వాదనలు వినిపించడంలో విఫలం చెందడం వల్లే సమస్య వస్తుందని వివరించారు. సాంకేతక సమస్యలతో ఆదిలాబాద్ కొమరం భీం జిల్లా లాంటి ప్రాంతాల నిరుద్యోగులు ఉద్యోగాలు పొందలేక పోయారని వెల్లడించారు. ఈ అంశాలను గమనించి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా కేసీఆర్ కృషి చేశారని , 1 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు తెలంగాణలో చదువుకున్న వారిని స్థానికులుగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లో చదివితే స్థానికులుగా గుర్తించడం లేదని పేర్కొన్నారు. స్థానిక అంశం తెలంగాణలో మళ్లీ అలజడులు జరిగేలా ఉందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన రీతిలో కౌంటర్ దాఖలు చేయలేదని, జీఏడీ అధికారులు, చీఫ్ సెక్రటరీ సమావేశం నిర్వహించి దీని పై న్యాయ పోరాటం చేయాలని సూచించారు. లేకపోతే ముల్కీ రూల్ ఉద్యమం మళ్లీ వచ్చే అవకాశం ఉందని జోయం చెప్పారు. తెలంగాణ ఉద్యోగులకు బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బీమా పథక సదుపాయం ఇప్పటికే ఉందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని ఎంతో ఆశతో ఎదురుచూశారని, సీఎం వారిని నిరాశపరిచారని తెలిపారు. ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, సీపీఎస్ గురించి మాట్లాడనే లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా ఉంటుందా , కనుమరుగు అవుతుందో అనుమానం కలుగుతుందని బీఆర్ఎస్ నాయకుడు భుజంగ రావు తెలిపారు. నాడు కేసీఆర్ విద్యా అవకాశాలు మెరుగు పరురగా రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

మొదటిపేజీ తరువాయి..

రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు. విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. నిందితులు ఎనిమిది మంది మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత కోర్టులో హాజరుపరుస్తారు. మొహర్రం కారణంగా ఈరోజు కోర్టులకు సెలవు. అందువల్ల, నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారు. డ్యూటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనగా, సాధారణ కోర్టు పనివేళల వెలుపల, సెలవు దినాల్లో లేదా వారాంతాల్లో, అరెస్టు, రిమాండ్ లేదా బెయిల్‌కు సంబంధించిన అత్యవసర న్యాయపరమైన విషయాలను విచారించడానికి నియమించిన న్యాయమూర్తి.రామ మందిర కానుకల దొంగతనం కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయిన అనంతరం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిందని ఆయన తెలిపారు. సిట్ వేగంగా దర్యాప్తు జరిపి తన నివేదికను సమర్పించగా, వెంటనే కేసులు నమోదు చేశారు. ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. అయోధ్య హిందూ విశ్వాసానికి ప్రతీక. విశ్వాసాన్ని దెబ్బతీయడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో కానుకల దొంగతనం జరిగింది. ఇది బహిర్గతమైన వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఆ సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందులో పలువురు గుర్తుతెలియని వ్యక్తులతోపాటు, ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా, శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, శ్రీరామ్ శంకర్ యాదవ్ అలియాస్ తిను పేర్లు చేర్చారు. గుర్తించని ఇతర వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్లు, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద అభియోగాలు మోపారు.ఎఫ్ఐఆర్ నమోదైన వారందరూ ఆలయంలోని విరాళాలు, నగదు నిర్వహణతో ఏదో ఒక విధంగా ఆలయం ట్రస్ట్‌తో సంబంధం కలిగి ఉన్నారని చెబుతున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి అయిన చంపత్ రాయ్‌కు తిన్ను యాదవ్ సహచరుడని చెబుతున్నారు. విరాళాల పెట్టె తాళాలు అతని వద్దే ఉన్నాయని విచారణలో వెల్లడైంది. అనుకల్ప్ మిశ్రా విరాళాలను లెక్కించేవాడు . లవ్‌కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రాకు బంధువని చెబుతున్నారు. మనీష్ యాదవ్, తిన్ను యాదవ్ మేనల్లుడు. సుభాష్ శ్రీవాస్తవ నగదు లెక్కించేవాడు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అవినాష్ శుక్లా కూడా పాలుపంచుకున్నాడు. కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా కూడా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు చాలావరకు కానుకల లెక్కింపు, నగదు నిర్వహణ ప్రక్రియలో పాలుపంచుకున్న ఉద్యోగులేనని అర్థమవుతోంది. ఇది, వీరు వ్యవస్థలోని కింది స్థాయి వ్యక్తులు మాత్రమేనా, లేక ఈ వ్యవస్థ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశాలు, రక్షణలో పనిచేస్తోందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.

## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

మొదటిపేజీ తరువాయి..

ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటి నుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. " పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో ఎలాంటి మార్పు లేదు" అని ఒక ఉన్నతాధికారి స్పష్టం చేశారు. గతంలో బిహార్‌లో జరిగిన ూ×=, అసోంలో జరిగిన ప్రత్యేక సవరణలు, ఆ తర్వాత జరిగిన వివిధ దశల ఓటర్ల జాబితా సవరణలలో కూడా పాస్‌పోర్ట్‌ను ఒక ప్రామాణిక పత్రంగానే పరిగణించారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి కొత్త విధానాన్ని తీసుకురాలేదని, పాత పద్ధతులే అమల్లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంటే దశాబ్ద కాలంగా పాస్‌పోర్ట్ అనేది ఓటరుగా నమోదు కావడానికి ఒక నమ్మదగిన ఆధారంగా ఉంటూ వస్తోంది. చట్టపరంగా చూస్తే పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి భారత వెలుపలికి వెళ్లడానికి లేదా తిరిగి రావడానికి ఇచ్చే ప్రయాణ పత్రం. అయితే ఓటర్ల జాబితా తయారీ సమయంలో , సదరు వ్యక్తి వివరాలను సరిచూడటానికి అధికారులు కోరే 12 పత్రాలలో ఇది ఒకటి. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దరఖాస్తుదారు సమర్పించిన ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఓటు హక్కుపై నిర్ణయం తీసుకుంటారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసేటప్పుడు పాస్‌పోర్ట్ మాత్రమే కాకుండా, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి మరో 11 పత్రాలను కూడా ప్రభుత్వం అనుమతిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కానీ, ఎన్నికల సంఘం కానీ పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## నేరడిగొండలో 'ఈగల్ టీమ్' విస్తృత తనిఖీలు!

అనుమానిత వాహనాలపై నిఘ ఎస్సై ఇమ్రాన్ ఖాన్





**నేరడిగొండ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇచ్చోడ సీఐ, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ (ఎస్‌హెచ్‌ఓ) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ఈగల్ టీమ్‌తో కలిసి విస్తృతంగా ఎన్.డి.పి.ఎస్ తనిఖీలు నిర్వహించారు. మండలంలోని యూపీ ఫ్యామిలీ ధాబా పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఇందులో భాగంగా ధాబా సమీపంలో ఉన్న ఒక తూఫాన్ వాహనంతో పాటు, మరో ఎర్టిగా వాహనాన్ని ఈగల్ టీమ్ సభ్యులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే బెంగళూరు నుండి నేపాల్ వైపు వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును నిలిపివేసి, ప్రయాణికుల లగేజీలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నా, లేదా అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అనుమానిత వ్యక్తుల వివరాలను అందించి శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఈగల్ టీమ్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి పిటిషన్ల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్లో సమీక్ష

– నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల





**ఖానాపూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఎటువల్ల నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల పురోగతిపై జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను ప్రత్యేకంగా సమీక్షించి, వాటి విచారణను వేగవంతం చేయాలని ఎస్పీ జానకి సూచించారు. ప్రతి ప్రజావాణి పిటిషన్‌పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయా పోలీస్ స్టేషన్లో అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజావాణి కార్యక్రమం కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అన్నారు.

## అటవీ భూముల్లో అక్రమంగా పోడు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

– అదుపులో తీసుకొని అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా

– 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది

– పెంచికల్పేట్ ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్




**జూన్ 25, సిర్పూర్ (టి) నియో జకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండలం పరిధిలోని అటవీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడి పోడు వ్యవసాయం చేస్తున్న ఒక వ్యక్తిని అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ముసావీర్ బీట్ అధికారులు మనోహర్, సతీష్, కళ్యాణ్ రేంజ్ సిబ్బంది అటవీ ప్రాంతం లో తనిఖీలు చేపట్టగా పెంచికల్పేట్ మండలం దరోగపల్లి గ్రామానికి చెందిన డాంబర్ సుధాకర్ (32) అనే వ్యక్తి దరోగపల్లి అటవీ భూమిలో చొరబడి పోడు వ్యవసాయం చేస్తుండగా అధికారులు సంఘటనా స్థలంలో పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతనిపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి సిర్పూర్ (టి)మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, న్యాయ మూర్తి అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారని ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ తెలిపారు. "అటవీ భూములను ఆక్రమించి పోడు వ్యవసాయం చేసినా, వృక్షాలను నరికినా అటవీ సంరక్షణ చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ సంపదను నాశనం చేసే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని పెంచికల్పేట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం అనిల్ కుమార్ హెచ్చరించారు.

## బాసరలో మహా అన్నదానం - అమ్మవారికి పుట్టింటి పట్టుచీర







**బాసర జూన్ 26 (ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం లో రైతుల, గ్రామస్తుల ప్రత్యేక పూజలు. రైతులు సాగు చేసే సమయంలో మొదట్లో ప్రతి యేటా పూజలు...గత వంద సంవత్సరాల నుండి అనవాయితి గా వస్తున్న స్థానికుల సంప్రదాయం ఉదయం అభిషేక పూజ లో సరస్వతి, మహాకాళి, లక్ష్మి అమ్మవార్లకు పుట్టింటి పట్టు చీరను, వేద వ్యాస మహర్షికి పట్టు పంచలను భక్తి శ్రద్ధ లతో సమర్పించిన గ్రామస్తులు మధ్యాహ్నం హారతి తర్వాత ముగ్గురమ్మలతో పాటు వేద వ్యాస మహర్షికి మహా నైవేద్యం అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదానం ( ఊరి బండారా ) గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిపారు. అశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించే బండారా లో మహా ప్రసాదాన్ని స్వీకరిస్తే ఎన్నో రకాల రోగాలు కూడా నయం అవుతాయని గ్రామస్తుల ప్రగాఢ నమ్మకం.

## మునిపెల్లిలో ఘనంగా మొహర్రం వేడుకలు





– అలరించిన అస్సై ధులా నృత్యాలు ఊరంతా సందడి

**లక్ష్మణ చాంద, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్,పార్ పెల్లి,లక్ష్మణ చాంద తదితర గ్రామాలలో మెహర్రం వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మునిపెల్లిలో ఉదయం పవిత్ర (దక్షిణ గంగా)గోదావరి జలంతో ఊరేగింపు నిర్వహించి అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణం చేసి మసీదులొ జలాభిషేకం చేశారు. ఏజీవ్ (దుష్టశక్తి)ని అంతం చేసిన తరువాత ప్రత్యేకమైనా పాటలు పాడుతూ డప్పు వాయిద్యాల మద్య ప్రత్యేక పూజలు చేశారు. అగ్ని గుండం చుట్టూ అస్సై దులా నృత్యాలు చేస్తూ అందరినీ ఆకర్షించారు. అనంతరం సవారీలు (పీరీలు) లేపి ఊరేగింపు నిర్వహించారు. ఈ సంధర్భంగా బక్తులు సంతాన ప్రాప్తి కోసం సవారీలకు (పీరీలకు)నాడాలు వేశారు. పీరీలతొ తుర్క దేవుని పూనకంతో ఉన్న వ్యక్తులు ప్రతి ఇంటికీ తిరుగుతూ దీవెనలు ఇవ్వగా వారి పాదాలు కడిగి బక్తితో నమస్కరించారు.కుల,మత తార తమ్యం లేకుండా హాజరైన బక్తులతో గ్రామమంతా సందడిగా నెలకొంది. ఈ సంధర్భంగా కొనసాగిన జాతర చిన్నారులకు,స్తానిక ప్రజలకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలొ స్తానిక సర్పంచ్ మేడిపెల్లి సునీత,గ్రామ తాజ, మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**లక్ష్మణ చాంద, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్‌ను జిల్లా పోలీసు అధికారి డా. జి. జానకి షర్మిల, ఐపిఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, బెయిల్ కేసుల నిర్వహణ, రిసెప్షన్, మాల్ఖానా, ఆయుధాగారం, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని కూడా ఎస్పీ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఎస్పీ సమావేశమై వారి విధి నిర్వహణ, పని తీరుపై మాట్లాడారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ప్రతి ఫిర్యాదును చట్టప్రకారం సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు డీఎస్పీ శ్రీనివాస్, సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ చాంద ఎస్ఐ శ్రావణి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్



**మంచిర్యాల, 26, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ నరేందర్ రాథోడ్ కోరారు .మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ నరేందర్ రాథోడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేదీ ఆదివారం జిల్లాలోని 459 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు ఉన్న మొత్తం 76,397 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం సుమారు 1,836 మంది వైద్య సిబ్బందిని నియమించామని తెలిపారు. జిల్లాలోని అన్ని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాల ద్వారా కూడా పోలియో చుక్కలు అందజేయనున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు, ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వైద్యులు, వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఆయా కేంద్రాలలో కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, రషీద్, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, శ్రీ నాందేవ్, పుట్ట సత్తయ్య, శ్రీనివాస్, డీపిహెచ్ఎన్ శ్రీమతి ఆర్.ఎస్. పద్మ, జిల్లా ఫార్మసిస్ట్ శ్రీనివాస్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వ్యాక్సిన్లు, పోస్టర్లు, బ్యానర్లు, ఇతర రిపోర్టింగ్ ఫార్మాట్లను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జూన్ 28న పల్స్ పోలియో కేంద్రాలలో చుక్కలు వేయగా, జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికి తిరిగి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వైద్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఖానాపూర్‌లో ఘనంగా గంగపుత్రుల గంగమ్మ పండగ

సమృద్ధిగా వర్షాలు కురువాలంటూ పూజలు





**ఖానాపూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** సమృద్ధిగా వర్షాలు కురిపించాలంటూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ పండగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రనగర్, శ్రీరామ్నగర్, విద్యానగర్, సాయి నగర్ కాలనీలలకు చెందిన గంగ పుత్రులు గొల్లెన, చల్ల ముంతలతో ఊరేగింపుగా ఉత్తర వాహిని గోదావరి ప్రాంతంలో గల గంగ గౌరీ ఆలయానికి చేరుకున్నారు గోదావరి చెంత గంగమ్మకు గోదారి నీటితోజలాభిషేకం నిర్వహించారు. అనంతరం మొక్కలు చెల్లించుకున్నారు. సకాలంలో వర్షాలు కురవాలని, గంగమ్మ తల్లి సల్లంగా చూడాలని ప్రతిఏటా గంగపుత్రులు పండగ నిర్వహించడం ఆనవాయితీగా ఈ సంవత్సరం కూడా ఈ ఉత్సవాన్ని గంగపుత్రులు సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించుకున్నారు.

## సాహు మహరాజ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

– బీసీల హక్కుల సాధనకు ఐక్య పోరాటం అవసరం

– మంచిర్యాల జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు



**మంచిర్యాల, 26, జూన్ (ప్రజాజ్యోతి) :** దేశంలోని మెజారిటీ వర్గాల ఆకాంక్షల సాధన కోసం ఛత్రపతి సాహు మహరాజ్ స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పూలే భవన్‌లో శుక్రవారం జిల్లా బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఛత్రపతి సాహు మహరాజ్ 152వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ల హక్కును మొదటిసారిగా 1902లో అమలు చేసిన మహనీయుడు ఛత్రపతి సాహు మహారాజు అని కొనియాడారు. భారత సామాజిక న్యాయ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బీసీ ఉద్యమ మార్గదర్శులు మహాత్మా పూలే, సాహు మహరాజ్, మండల్ చూపిన దారిలో బీసీలు ఆత్మాభిమాన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేసి బీసీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆధిపత్య వర్గాల రిజర్వేషన్లపై చూపుతున్న శ్రద్ధను, దేశంలోని మెజారిటీ వర్గమైన బీసీల రిజర్వేషన్ల విషయంలో కూడా చూపించాలని సూచించారు. ఛత్రపతి సాహు మహారాజ్ చరిత్ర, సామాజిక సేవలు, సమానత్వ భావజాలం ప్రజలకు తెలియజేసేలా పాఠ్య ప్రణాళికల్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల వివక్ష కారణంగా సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించడం ప్రతి భారతీయుడి దేశభక్తి కర్తవ్యంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, రిటైర్డు జడ్జి కనికరం రాజన్న, సామాజిక ఉద్యమకారులు సముద్రాల బుచ్చయ్య, రాధేశ్యాం, వేముల అశోక్, అన్నం రమేష్, తాడూరి పోచన్న, షబ్బీర్ పాషా, బుస్సా యాదగిరి, కైలాసం, బాపు, మధుసూధన్, పాటి రాజు, లసెట్టి కేశవులు, చలమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు 'నో' చెప్పండి... ఆరోగ్యకరమైన జీవితానికి 'యెస్' చెప్పండి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

– గంజాయి రహిత మంచిర్యాలే లక్ష్యం..

గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం కీలకం – డీసీపీ ఎ. భాస్కర్









**మంచిర్యాల, 26, జూన్ (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించే లక్ష్యంతో మంచిర్యాలలో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ పర్యవేక్షణలో, మంచిర్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రావు ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుంచి ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్ అబ్యూస్ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాలలో ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు సమాజానికి మహమ్మారిగా మారుతున్నాయని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే డయల్-100 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1908కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. మంచిర్యాల జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ, కమాండెంట్, అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది, యువత, విద్యార్థులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు .మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారి కోసం డీ–అడిక్షన్ కేంద్రాల ద్వారా వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే సమయంలో డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే పెడ్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్య కరమైన, సురక్షితమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, "డ్రగ్స్‌కు 'నో' చెప్పండి... జీవితానికి 'యెస్' చెప్పండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 13వ బెటాలియన్ కమాండెంట్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి:కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్

గద్వాల జూన్ 26(ప్రజా జ్యోతి):
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణం 21వ,వార్డులో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ నంబర్ 233 పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి హనుమంతు నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవులు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 21వ,వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్,బీఎల్ఓ మహేష్,బూత్ నంబర్ 233 బీఎల్ఓ రజక రాజు,మేదరి చిన్ని కృష్ణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ మాట్లాడుతూ,ఓటరు జాబితా పారదర్శకంగా,తప్పులు లేకుండా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని,ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా సవరణలు అవసరమైన వారు సంబంధిత పత్రాలను బీఎల్ఓలకు అందించాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి ఓటరు తమ వివరాలను ధ్రువీకరించుకుని సమగ్ర ఓటరు సర్వేలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీఎల్ఓలు, బీఎల్ఏలకు ప్రజలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## కొంకల గ్రామంలో 295 గోజాతి పశువులకు లంఫీ స్కిన్ వ్యాధి నివారణ టీకాలు

వడ్డేపల్లి జూన్ 26(ప్రజా జ్యోతి):
పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో శుక్రవారం గోజాతి పశువులకు లంఫీ స్కిన్ (ముద్ద చర్మ) వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.మండల పశువైద్యాధికారి డా.స్వరూపరాణి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ప్రత్యేక టీకాల కార్యక్రమంలో 60 మంది రైతులకు చెందిన మొత్తం 295 గోజాతి పశువులకు (ఆవులు, దూడలు, కోడెలు,ఎద్దులు) లంఫీ స్కిన్



వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా డా.స్వరూపరాణి మాట్లాడుతూ,లంఫీ స్కిన్ వ్యాధి గోజాతి పశువులకు అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు.ఒక పశువుకు ఈ వ్యాధి సోకితే మందలోని ఇతర పశువులకు వేగంగా వ్యాపించే అవకాశం ఉందని, దీనివల్ల పాల ఉత్పత్తి తగ్గడంతో పాటు కొన్ని సందర్భాల్లో పశువులు మృత్యువాత పడే ప్రమాదం కూడా ఉంటుందని పేర్కొన్నారు.అందువల్ల రైతులు నిర్లక్ష్యం చేయకుండా తమ వద్ద ఉన్న ప్రతి గోజాతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆమె సూచించారు.ఈ టీకాలు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని,పశువుల్లో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్యశాలను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ వరప్రసాద్,పశుసంవర్ధక శాఖ సిబ్బంది వెంకటమ్మ,రవి,కృష్ణ తదితరులు పాల్గొని టీకాలు వేశారు.గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి జూన్ 26 (ప్రజా జ్యోతి)
ఓటరు జాబితాల ఖచ్చితత్వం కోసమే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఓట్లు తొలగిస్తారనే అపోహలను ఎవరూ నమ్మ వద్దని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. ఈ నెల 25 నుంచి ప్రారంభమైన (సర్) ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. అందులో భాగంగా నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని కలెక్టర్ పరిశీలించారు.





గ్రామానికి చెందిన బసుదే కిష్టప్ప ఇంటికి వెళ్ళి స్వయంగా కలెక్టరే ఫారాలను పంపిణీ చేశారు. అంతేకాకుండా ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా నింపాలో ఇంటి యజమానికి అర్థం అయ్యేలా వివరించారు. నింపిన ఫారాలను రెండు, మూడు రోజుల్లో తిరిగి బీ ఎల్ వో లకు అందజేయాలని తెలిపారు. రెండు రోజుల్లో గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలని బీ ఎల్ వో లను ఆమె ఆదేశించారు. ఫారాలు ఇచ్చేటప్పుడే ఓటర్ల అనుమానాలను బీఎల్ వోలు నివృత్తి చేయాలన్నారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలలో అన్ని వివరాలు రాసి తిరిగి ఇచ్చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం బసుదే కిష్టప్ప ఇంట్లో మగ్గంపై నేత కార్మికులు నేస్తున్న నారాయణపేట కాటన్ చీరలను ఆమె ఆసక్తిగా చూశారు. చీరలు నేసే మొత్తం ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. కిష్టప్ప ఇంట్లో ఉన్న కాటన్ చీరలను పరిశీలించి మూడు చీరలను కలెక్టర్ కొనుగోలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి:డీఎంఅండ్‌హెచ్‌వో డా.జె.సంధ్యా కిరణ్మయి

జూన్ 28న జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం

గద్వాల జూన్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జూన్ 28 (ఆదివారం) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె.సంధ్యా కిరణ్మయి నేతృత్వంలో,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.మొహమ్మద్ అస్గర్ అలీ ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమైంది.జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు మొత్తం 69,383 మంది చిన్నారులను గుర్తించగా,వారందరికీ 100 శాతం పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో 53 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి,వలస కూలీలు,ఇటుక బట్టీలు,కోళ్ల ఫారాలు,నిర్మాణ రంగ కార్మికుల పిల్లలు ఎవరూ మిగిలిపోకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.జూన్ 28న జిల్లా వ్యాప్తంగా 471 పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు,అంగన్‌వాడీ కేంద్రాలు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఈ బూత్‌లు అందుబాటులో ఉంటాయి.ప్రతి బూత్‌లో నలుగురు సిబ్బందితో మొత్తం 1,884 మంది సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారు.జూన్ 29,30 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది జిల్లాలోని 1,38,219 ఇళ్లను సందర్శించి,బూత్‌లకు రాని చిన్నారులను గుర్తించి ఇంటి వద్దే పోలియో చుక్కలు వేస్తారు.జూన్ 28 అర్ధరాత్రి 12 గంటల నుంచే రైల్వే స్టేషన్లు,బస్ స్టేషన్లలో ట్రాన్సిట్ బృందాలు ప్రయాణికుల పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నాయి.కార్యక్రమ పర్యవేక్షణ కోసం 45 మంది సెక్టార్ సూపర్‌వైజర్లను నియమించారు.జిల్లా నోడల్ అధికారులుగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. మొహమ్మద్ అస్గర్ అలీ,ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా.రామచంద్రరావు,టీబీ & లెప్రసీ ప్రోగ్రాం అధికారి డా.జి.రాజు,ఎంహెచ్‌ఎన్ ప్రోగ్రాం అధికారి డా.ప్రసూనరాణి కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె. సంధ్యా కిరణ్మయి మాట్లాడుతూ,"పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి



సామాజిక బాధ్యత. జిల్లాలోని 0–5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి.ఇప్పటికే పోలియో చుక్కలు వేసినా, సాధారణ టీకాల్లో భాగంగా తీసుకున్నా,ఈ ప్రత్యేక కార్యక్రమంలో మరోసారి తప్పకుండా వేయించాలి"అని విజ్ఞప్తి చేశారు.పోలియో చుక్కల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని,పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి నిర్భయంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.అయితే తీవ్ర జ్వరం,వాంతులు,విరేచనాలు, తీవ్రమైన దగ్గు,జలుబు,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,మూర్ఛ వ్యాధి లేదా ప్రస్తుతం తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిన్నారులకు వైద్యుల సూచన మేరకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థలు,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కోరింది.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- 272 జీవోలో లోపాలు సవరించి అమలు చేయాలని డిమాండ్ : అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన జిల్లా స్వర్ణకార సంఘం

మహబూబ్‌నగర్, జూన్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )
స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు 272 జీవోలో ఉన్న లోపాలను సవరించి అమలు చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా స్వర్ణకార సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.
రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు ఒక రోజు నిరసనలో భాగంగా జిల్లాలో స్వర్ణకారులు తమ బంగారు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గుడిమల్ చంద్రశేఖర ఆచారి మాట్లాడుతూ, రాష్ట్రంలోని స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 272 జీవోలో ఉన్న లోపాలను సవరించి, స్వర్ణకారులకు ఇబ్బందులు తలెత్తకుండా



ప్రభుత్వం సవరణ జీవోను జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తున్న స్వర్ణకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసోజు బ్రహ్మాచారి, నరసింహాచారి, పట్టణ అధ్యక్షుడు రమేష్ చారి, వెంకటాచారి, భాస్కరాచారి, మిడ్జిల్ రమేష్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- జడ్చర్లలో 1,500 మందితో భారీ వాకథాన్.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

జడ్చర్ల/మహబూబ్‌నగర్, జూన్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్లలో శుక్రవారం భారీ అవగాహన వాకథాన్ నిర్వహించారు. జడ్చర్ల







పోలీసుల ఆధ్వర్యంలో మినీ స్టేడియం నుంచి నేతాజీ చౌరస్తా వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 1,500 మంది విద్యార్థులు, యువత, మహిళలు, వాకర్స్, అధికారులు, ప్రజలు పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారిగా మారాయని అన్నారు. క్షణిక ఆనందం కోసం డ్రగ్స్‌కు అలవాటు పడితే వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జడ్చర్ల వ్యాపార, విద్యా, రవాణా పరంగా కీలక కేంద్రంగా ఉండటంతో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులను డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని, నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తని గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.
డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక పరమైన తీవ్ర నష్టాలు సంభవిస్తాయని, వ్యసనానికి బానిసైన వ్యక్తి క్రమంగా నేరప్రవర్తన వైపు మళ్లే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసు శాఖ లక్ష్యమని, ఇందుకు ప్రజలందరి సహకారం అవసరమని అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించగా, "ఐ యాం అన్ అంటి – డ్రగ్ సోల్జర్" సెల్ఫీ స్టాండ్ వద్ద విద్యార్థులు, అధికారులు, ప్రజలు ఫోటోలు దిగుతూ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చాటిచెప్పారు. మినీ స్టేడియం నుంచి నేతాజీ చౌరస్తా వరకు నిర్వహించిన వాకథాన్‌లో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు మారుమోగాయి. అనంతరం నేతాజీ చౌరస్తా వద్ద ఎస్పీ అందరితో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మినీ స్టేడియంలో విద్యార్థులు, ప్రజలు మానవహారంగా నిలబడి మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ బ్రాంచ్, మహిళా పోలీస్ స్టేషన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, వాకింగ్ అసోసియేషన్, యోగా, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జడ్చర్ల పోలీసులను పట్టణ ప్రజలు అభినందిస్తూ, డ్రగ్స్ వ్యతిరేక పోరాటానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు.

## హ్యూమెన్ రైట్స్ కమిషన్కు ఫిర్యాదు చేసిన జీలకర బాలీ శ్వరయ్య..?

వచ్చేనెల మూడో తేదీన హెచ్‌ఆర్సీలో ఫైనల్ హియరింగ్

నాగర్ కర్నూల్ జూన్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని సర్వేనెంబర్ 293లో అదేవిధంగా బల్మూరు మండలంలోని పోలిశెట్టి పల్లి గ్రామం 57 సర్వే నెంబర్లలో తమ సొంత భూమి ఆరు ఎకరాల ఒక గుంట భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు... .తమ పొలంలో ఉన్న సరిహద్దు రాళ్ళను తొలగించి... అదే సర్వే నెంబర్లలో అక్రమంగా 14 మంది పైన మార్పిడి చేసి, వెంచర్ చేస్తున్నారని అందులో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు టీచర్లు ఉన్నారని వారి పైన ధరణిలో మ్యుటేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. గతంలోనే మా భూమిలో కొంతమంది సరిహద్దు రాళ్ళను తొలగించడం జరిగిందని సవాల్ చేస్తూ... 2021లో టి జి హెచ్ ఆర్ సి లో తమభూమి తమకు కావాలని ఫిర్యాదు చేయడం జరిగిందని.. హెచ్‌ఆర్సీ నెంబర్ 3554 / 2021లో హెచ్‌ఆర్సీలో ఫిర్యాదు అయి ఉన్నదని అచ్చంపేట పట్టణం వలపట్ల కాలనీకి చెందిన జీలకర బాలీశ్వరయ్య స్పష్టం చేశారు. గతంలో తమ సర్వే నెంబర్ 293 మరియు 57 సర్వే నెంబర్లకు ఎల్‌ఆర్ఎస్ పర్మిషన్ ఇవ్వాలని అచ్చంపేట మున్సిపాలిటీలో కోరిన, మున్సిపల్ కమిషనర్ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కాగా నా సర్వే నెంబర్లు భూమిలో ఎలా వెంచర్ చేస్తారని ప్రశ్నించారు. వచ్చేనెల మూడో తేదీ నాడు టీజీ హెచ్‌ఆర్సీలో కేసు ఫైనల్ హియరింగ్ ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గానికి చెందిన స్థిరాస్తులను... అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని.. అక్రమంగా వెంచర్ చేస్తున్నారని తద్వారా ఆ శాఖకు సంబంధించిన జిల్లా స్థాయి


BY POST
TELANGANA HUMAN RIGHTS COMMISSION
"GRUHAKALPA", M.J.ROAD, HYDERABAD - 500001
Tel: 040-24601572
NOTICE
H.R.C. No. 3554/2021
Date: 18-04-2026
Sub: Human Rights - TGHRC - Intimation of Order - Direction for Personal Appearance - Advancing Arguments - Reg.
Ref: Complaint from Mr. Jeelakarra Baleeshwaraiah.
* * *
I am directed to inform you that you are required to appear in person before the Commission on 03-07-2026 for advancing arguments, as a last opportunity.
This case is posted on 03-07-2026 at 11:00 A.M.
Dated: 16-04-2026
// BY ORDER //
Asst. Registrar (Judicial)
To
Mr. Jeelakarra Baleeshwaraiah,
R/o. # 23-26/1, Valapatla Colony,
Achampet Town & Mandal,
Nagarkurnool District-509375,
# 9701754331.

ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని ఉన్నత అధికారులకు జిలకర బాలీశ్వరయ్య విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా ప్రభుత్వ టీచర్ల పైన జిల్లా రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖలో వారి పైన చర్యలు తీసుకునే విధంగా పిటిషన్ దాఖలు చేస్తానని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు

## ముద్ద చర్మ వ్యాధి నివారణకు ఉచిత టీకాల కార్యక్రమం-రైతులు సద్వినియోగం చేసుకోవాలి:పశువైద్య అధికారులు

మల్దకల్ జూన్ 26(ప్రజా జ్యోతి):
శుక్రవారం పావనంపల్లి,మల్దకల్ గ్రామాల్లో గోజాతి పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల పశువైద్య అధికారులు డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ ఉష తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 197 గోజాతి పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు.మండల వ్యాప్తంగా జూలై 8,2026 వరకు పశువైద్య శాఖ మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లోని గోజాతి పశువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.రైతులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని పశువైద్య అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో



పావనంపల్లి సర్పంచ్ రాజేశ్వరి రామాంజనేయులు,ఉప సర్పంచ్ పరుశరాముడు,పశువైద్యులు డాక్టర్ ఉష,డాక్టర్ వినయ్ కుమార్,పశువైద్య సిబ్బంది రాజేంద్ర,వెంకటేష్,మధు, రాముడు,పశుపోషకులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ బాధితులు పీఏడీపై అప్రమత్తంగా ఉండాలి

- అవగాహన లేకుంటే కాలు కోల్పోయే ప్రమాదం : డా. ఎస్. శ్రీకాంత్ రాజు

మహబూబ్‌నగర్, జూన్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గే సమస్య అయిన పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ డా. ఎస్. శ్రీకాంత్ రాజు అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ బాధితుల్లో పీఏడీ సమస్య వేగంగా పెరుగుతోందని, ఈ వ్యాధి కారణంగా కాళ్లలో రక్తప్రసరణ తగ్గి చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు.




నరాల సమస్యల కారణంగా కొందరికి నొప్పి తెలియకపోవడంతో వ్యాధి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు ఏర్పడటం, కాలి వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తప్రసరణ పరీక్షలు, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతంగా చికిత్స అందించవచ్చని తెలిపారు. డయాబెటిస్ రోగులు రక్తంలో చక్కెర స్థాయిని కట్టుదిట్టంగా నియంత్రించుకోవడంతో పాటు పొగతాగడాన్ని పూర్తిగా మానాలని సూచించారు. అవసరమైతే మందులు, యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల సలహా తీసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. ముందస్తు అవగాహన, సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్సతో పీఏడీ కారణంగా కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. ఎస్. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్

- ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీపై అధికారులకు సూచనలు

మహబూబ్‌నగర్, జూన్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో భాగంగా జిల్లాలో ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామం, దేవరకద్ర మండలం దేవరకద్ర గ్రామం, కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామం, చిన్నచింతకుంట మండలం చిన్నచింతకుంట గ్రామం, అడ్డాకల్ మండలం అడ్డాకల్ గ్రామం, మూసాపేట్ మండలం కోమిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల తహసీల్దార్లు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సమావేశమై ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిబంధనల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.



## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కవిత మధుసూదన్ రెడ్డి

అడ్డాకుల, జూన్ 26 ( ప్రజా జ్యోతి ) :
దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అభినందించిన ఆమె, తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ సొంత ఇంటి కల సాకారమవుతుండడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ మోహన్ రెడ్డి, మేఘనాథ్, రవి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నార్లవాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- బీజేపీ నాయకుడు దామెరుప్పుల వీరేష్



**సంగెం, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నార్లవాయి గ్రామంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ఓటర్ సర్వే కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకుడు దామెరుప్పుల వీరేష్ ముఖ్య భూమిక పోషించారు. ఈ సందర్భంగా ఆయన బూత్ లెవెల్ ఆఫీసర్ దామెర నరేందర్ మరియు బూత్ లెవెల్ ఏజెంట్-2 లతో కలిసి గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా దామెరుప్పుల వీరేష్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్క యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రత్యేక ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, కొత్త ఓటర్ల నమోదు మరియు మార్పుల కోసం స్థానిక అధికారులను సంప్రదించాలన్నారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకే తాము నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రతినిధులు మాదినేని కోటి, సింగిరెడ్డి విష్ణు, దామెరుప్పుల వెంకటేశ్వర్లు, చిలపాక అశోక్ మరియు గ్రామ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూన్ న్ 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామం లో శుక్రవారం వార్డు నెంబర్ కొండేటి సుజాత లక్ష్మయ్య కూతురు వివాహం ఇటీవల జరుగగా శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నూతన వధువరులను ఆశీర్వదించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ సురేందర్ రాథోడ్ నాయక్,రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన తెరాల సదానందం, చిర్ర శ్రీనివాస్, కొండా యాకయ్య ఎండీ రియాజ్, కొండేటి నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహారాజు

- నేదునూరి రాజమౌళి



**హనుమకొండ,జూన్ 26(ప్రజాజ్యోతి) :** దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితులు, మహిళలకు తొలిసారిగా యాభై శాతం రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయుడు కొల్హాపూర్ సంస్థానాధీశుడు ఛత్రపతి సాహూ మహారాజు అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి పేర్కొన్నారు. ఛత్రపతి సాహూ మహారాజు 152వ జయంతి సందర్భంగా శుక్రవారం హనుమకొండలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు బత్తిని సదానందం అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయాన్ని లక్ష్యంగా చేసుకుని కుల వివక్ష నిర్మూలనకు సాహూ మహారాజు విశేష కృషి చేశారని చెప్పారు. తన పాలనలో బహుజనులు, దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, వెట్టి చాకిరిని రద్దు చేసి, విద్య హక్కును అందుబాటులోకి తెచ్చారని గుర్తుచేశారు. రాజభోగాలకు దూరంగా ఉండి దళితవాడల్లో భోజనం చేస్తూ సమానత్వాన్ని ఆచరణలో చూపిన మహోన్నత నాయకుడిగా సాహూ మహారాజు నిలిచారని కొనియాడారు. మనుషులంతా సమానమేననే భావనతో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి ఉద్యమ నేత దొమ్మాటి ప్రవీణ్ కుమార్, నవచేతన పుస్తక భవనం నిర్వాహకుడు ఎర్ర నాగరాజు, ఏం. రాజన్ బాబు, పోనుగంటి లక్ష్మీనారాయణ, బొచ్చు రవి, న్యాయవాది దండు మోహన్, తిక్క సూర్యప్రకాశ్, ఆకనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

- రేపే పల్స్ పోలియో కార్యక్రమం
- డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రేపటినుండి మూడు రోజులు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 34,728 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు 296 బూతులు 14 మొబైల్ టీం లతో వ్యాక్సిన్ పర్యవేక్షణ వ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని 28న దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయని చిన్నారులు నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయనీ అన్నారు. 0 నుండి 5 ఏళ్ల వయసు గల చిన్నారులు ఎలాంటి అనారోగ్య సమస్యలతో శతమతమవుతున్న విధిగా రెండు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత అందరి పైన ఉందనీ ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర, ఎస్పీ సంకీర్త్







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 26 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి, "డ్రగ్స్, గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును, కుటుంబాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, మాట్లాడుతూ, డ్రగ్స్ రవాణా, విక్రయాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటూ నిరంతరం నిఘా కొనసాగిస్తోందన్నారు. డ్రగ్స్ బారిన పడిన వారిని నేరస్థులుగా కాకుండా సమాజంలో తిరిగి మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు కూడా అలాంటి వారిని రీహాబిలిటేషన్ సెంటర్లకు తీసుకువెళ్లి చికిత్స అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు..







### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రపంచ మాదరద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకోని సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె పరుగును వరంగల్ పోలీస్ కమిషనర్ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, కుడా చైర్మన్‌తో కలసి ప్రారంభించారు. ట్రై సిటి పరిధిలోని యువత విద్యార్థులు పాల్గొన్న ఈ పరుగు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వరకు కోనసాగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ పోలీస్ కమిషనర్ పాల్గొని మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల సంబంధించి ప్రస్తుత సమాజంలో పెద్ద సమస్యగా మారిందని, యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోవద్దని, ఒక్కసారి వాటిని వినియోగించడం ద్వారా యువత జీవితాలు అంధకారం మారుతాయని, ముఖ్యంగా మత్తు పదార్థాలను విక్రయాలు, వినియోగించడంలాంటి చర్యలకు పాల్పడి చిక్కుల్లో పడోద్దని, విద్యార్థులు కేవలం చదువులపైనే దృష్టి పెట్టాలని, అదే విధంగా యువత తమ ఉన్నంత లక్ష్య సాధనకై కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. యువత చేడు వ్యసనాలను దూరంగా వుంటూ ఆరోగ్యంతో వుండాలని, మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండటంతో పాటు, ఇతరులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకై ఈగల్ ఫోర్స్ విభాగాన్ని చేయడమైనదని, ఎవరైన మాదకద్రవ్యాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 1908 నంబర్‌కు సమాచారం అందించాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ,, ఉజ్వల భవిష్యత్ వున్న యువత మత్తుకు దూరంగా వుండాలని, డ్రగ్స్‌కు బానిసలయ్య వారి కుటుంబాలు, ముఖ్యంగా తల్లులు అనుభవించే వేదన వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం ఈ పరుగులో పాల్గోన్న యువత, విద్యార్థుల మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సైనికుడిలా పనిచేస్తామని అంటు ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ఈ కార్యక్రమానికి హాజరయిన ముఖ్య అతిధిలు మాదకద్రవ్యాల నిర్మూలనకై "ఐయాం యాంటీ డ్రగ్స్ సోల్జర" సెల్ఫీ పాయింట్ ఫోటోలు దిగి యువతను స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమములో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, టిజీ ఎన్‌పిడిసిఎల్ యం.డి వరుణ్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డా.సత్యశారద, చాహత్ బాజ్‌పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంట్రామిరెడ్డి, డిసిపిలు దార కవిత, అంకిత్‌కుమార్, అడిషినల్ కలెక్టర్ సంధ్యతో పాటు అడిషినల్ డిసిపిలు,ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్తలు





### ముఖ్య అతిథి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట జూన్ 26 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల(బి ఎల్ ఎ)ల సమావేశాన్ని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సార్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త లందరూ పాల్గొనాలి. పట్టణంలోని ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఓటరును కలిసి ఓటురూ పామ్‌లో వివరాలు నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలి. 30 రోజుల పాటు నిర్వహించు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకత్వం ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు పై ప్రత్యేక దృష్టి సారించాలి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)' ప్రక్రియ గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తి అవగాహన ఉండాలి. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, ఓట్ల తేడాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఓటర్ల నమోదు,మార్పుల విషయంలో ఏజెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలి. పార్టీ శ్రేణులకు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, ప్రతి ఇంటికి పార్టీ భావజాలాన్ని చేరవేయాలి. కార్యకర్తలే పార్టీకి అని, ప్రజలతో మరింత అనుసంధానమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి,పట్టణ పార్టీ, బాధ్యులు, యూత్ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, మహి ళా విభాగం బాధ్యులు, వార్డు అధ్యక్షులు, బిఎల్ఎలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మత్తు మహమ్మారిపై హసన్‌పర్తిలో అవగాహన ర్యాలీ






**హసన్‌పర్తి, జూన్ 26(ప్రజాజ్యోతి) :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తిలో శుక్రవారం అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో సుజాత విద్యానికేతన్ పాఠశాల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్,ఎస్సైలు దేవేందర్, సుజిత్‌రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటు యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1908 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది కలిసి హసన్‌పర్తి ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హసన్‌పర్తి పోలీసు సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

బూర నర్సయ్య గౌడ్




**పరకాల, జూన్ 26, (ప్రజా జ్యోతి) :** ఈ నెల 29న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ, బీజేపీ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పరకాలలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వరంగల్‌లో జరిగే కార్యకర్తల సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని వేలాది మంది బీజేపీ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ అభివృద్ధికి గిరిజన విశ్వవిద్యాలయం, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారాం నాయక్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించగా, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు పరకాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు.

## మున్సిపాలిటీలో నూతన విద్యుత్ లైన్ పనుల ప్రారంభం



**నర్సంపేట జూన్ 26 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నాగుర్లపల్లిలో పీఎం జుగా పథకం కింద నూతన ఎల్టీ లైన్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ హాజరై ఈ పనులను ప్రారంభించారు. వార్డు పరిధిలోని నాగుర్లపల్లి హనుమాన్ దేవాలయం నుండి డంపింగ్ యార్డ్ వరకు,అలాగే అంబేద్కర్ జంక్షన్ నుండి శ్మశానవాటిక వరకు ఈ నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ, వార్డులోని ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి, మెరుగైన విద్యుత్ సరఫరా కోసమే ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వార్డును అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం, జూన్ 26. ప్రజాజ్యోతి :** పోలారం గ్రామపంచాయతీలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి సర్పంచ్ వేల్పుల సరిత తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు మంద సుధాకర్,వార్డు మెంబర్లు వేల్పుల రాజేశ్వరి సంతోష్, ఏనుగు మౌనిక బిఎల్ఏ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠ..

ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



**హసన్‌పర్తి, జూన్ 26(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గం హసన్‌పర్తి మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు చేకూరాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు జక్కు రమేష్ గౌడ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గిస్తే సహించం

## రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ యువజన నాయకుల హెచ్చరిక

గరిడేపల్లి,జూన్ 26(ప్రజా జ్యోతి): మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రస్తుతం కల్పిస్తున్న భద్రతను కొనసాగించాలని,భద్రతను తగ్గించే ప్రయత్నాలు మానుకోవాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు అమరావరపు ప్రేమ్ కుమార్



డిమాండ్ చేశారు.శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.26 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇప్పటికీ ప్రాణహాని ఉన్న నేపథ్యంలో బుల్లెట్ ప్రూఫ్ వాహనం,భద్రతా సిబ్బందిని యథాతథంగా కొనసాగించాలని కోరారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని భద్రత అంశాన్ని రాజకీయ కక్షసాధింపుగా ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతపై ప్రభుత్వం పునరాలోచించి,వెంటనే భద్రతను కొనసాగించాలని,లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాగేందర్,నవీన్,కిషోర్,చిన్న ప్రవీణ్,నరేష్ నాయక్,శ్రీను నాయక్,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామెల్ ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకించడం బాధ్యతా రాహిత్యం !

మోత్కూరు, జూన్ 26 (ప్రజా జ్యోతి): భారత ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ అని, అలాంటి సంస్థ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఒక బాధ్యత గల ఎమ్మెల్యే బహిరంగంగా వ్యతిరేకించడం అత్యంత విచారకరం, ఖండించదగిన విషయం అని బిజెపి మోత్కూరు మండల




అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే పదవిని పొందిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇప్పుడు అదే ఎన్నికల సంఘం నిష్పాక్షికతను ప్రశ్నించడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. ఎన్నికల సంఘంపై ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మేలు చేయదన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఉద్దేశ్యం అర్హులైన ఓటర్ల జాబితాను మరింత కచ్చితంగా రూపొందించడమేనని తెలిపారు. ఈ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని చట్టబద్ధంగా ఎన్నికల సంఘం ముందు ఉంచాలి. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థల పట్ల గౌరవం చూపడం ప్రతి ప్రజాప్రతినిధి కనీస బాధ్యత అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు బాల నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు పైడ్ల సతీష్ , వేముల దశరథ, కిసాన్ మోర్చా అధ్యక్షులు భీముడు తిరుమల్ రెడ్డి, కడమంచి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# దయకు నిలువెత్తు నిదర్శనం.. నిరుపేద సిద్ధయ్యకు కొత్త ఇంటితో కొత్త జీవితం!

## సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి రూ.1.50 లక్షల వ్యయంతో నివాస గృహం నిర్మాణం

నడిగూడెం, జూన్ 26, ప్రజా జ్యోతి: ఆర్థిక ఇబ్బందులతో సొంత ఇల్లు లేక ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్న నిరుపేద సిద్ధయ్య జీవితంలో ఆశాకిరణం వెలిగింది. సూర్యాపేట జిల్లా



నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన సిద్ధయ్యకు , అదే గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గార్లపాటి మహేశ్వర్ రెడ్డి రూ.1,50,000ల వ్యయంతో తన సొంత డబ్బుతో నివాస గృహాన్ని నిర్మించి అందించేందుకు సిద్ధం చేశారు.సమాజ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మహేశ్వర్ రెడ్డి, గ్రామంలోని పేదలు, నిరుపేదలకు ఎన్నో సందర్భాల్లో ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తూ అండగా నిలుస్తున్నారు.ఇప్పుడు సొంత ఇంటి కల నెరవేరని సిద్ధయ్యకు నివాస గృహాన్ని నిర్మించి అందించడం గ్రామస్థుల ప్రశంసలను అందుకుంటోంది."సమాజంలో సేవాభావం ఇంకా సజీవంగానే ఉందని నిరూపించే ఈ ఉదంతం, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వాలనే మానవత్వానికి అద్దం పడుతోంది" అని గ్రామస్థులు కొనియాడుతున్నారు.మహేశ్వర్ రెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రైవేటు పాఠశాలల నిలువుదోపిడిపై భగ్గుమంటున్న విద్యార్థి సంఘాలు

చింతపల్లి జూన్ 26(ప్రజాజ్యోతి): చింతపల్లి మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పట్టించుకోవడం లేదని,అడ్మిషన్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఇతరత్రా అంశాల పేరిట ఇష్టానుసారంగా వసూళ్లకు చేస్తున్నారని తెలిపారు.తమ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని నమ్మించి గ్రామాల్లో ప్రచారం చేసుకుంటూ అమాయక ప్రజలే వారి పెట్టుబడిగా మార్చుకున్నారు. మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలను పాఠశాలల యాజమాన్యం నిర్ణయించిన ధరలకె అధిక ధరలకు విక్రయిస్తున్నారని దుయ్యబట్టారు.1వ తరగతి పాఠ్యపుస్తకాలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం మార్కెట్ ధర 250 రూపాయలు ఉండగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మాత్రం వాటిని 3వేలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇలా ఒక్కొక్క తరగతికి పాఠ్యపుస్తకాలకు రేట్లు పెంచి అమ్ముతున్నారని మండిపడ్డారు.దీంతో పాటు నిబంధనల ప్రకారం పాఠశాలలో ప్లేగ్రౌండ్స్, ఇతర కనీస మౌలిక వసతులు




కల్పించకపోయినా,కార్పొరేట్ హోదా పేరుతో అందినకాడికి దండుకుంటున్నారు.1నుండి 5వ తరగతి విద్యాబోధనకు టిటిసి చేసి టెట్ ఉత్తీర్ణత పొంచిది ఉండాలి.దీంతోపాటు 6 నుండి 10వ తరగతి బోధన చేయాలంటే బిఈడి టెట్ ఉత్తీర్ణత పొంచిది ఉండాలి కానీ అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించకుండా, తక్కువ వేతనాలు ఇస్తూ ఇంటర్, డిగ్రీ చదివిన వారితో బోధన చేయిస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే నిబంధనలను పాటించని పలు ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు.ప్రైవేటు పాఠశాలల మీద ఉన్న ప్రేమ ప్రభుత్వ పాఠశాలల మీద ఉంటే బాగుండేదని దుయ్యబట్టారు.చింతపల్లి మండలంలో ఎన్ని పాఠశాలకు అనుమతులు ఉన్నాయో ఎన్నింటికి లేవో అధికారులకె సక్రమంగా తెలియదంటూ ఆరోపిస్తున్నారు.

ఏకంగా నూతనంగా ఏర్పాటు చేసిన కొన్ని పాఠశాలకు మండల కార్యాలయంలో ఆన్లైన్ తో పాటు ఇతరతర సర్టిఫికెట్స్ కూడా సరిగ్గా లేవని గుర్తు చేశారు.అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనాలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో మండల కేంద్రంలో ఉన్న మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.పాఠశాలలపై నిగా ఉంచాల్సిన విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# అభివృద్ధికి నోచుకోని దళిత వాడలు

## –తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల లింగస్వామి

నార్కట్ పల్లి, జూన్ 26 ( ప్రజా జ్యోతి ): దళిత వాడల్లో మురికి కాలువలు, సిసి రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, నిర్మించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు



దళితవాడల సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏపీ లింగోటం గ్రామంలో దళితవాడ లో "సర్వే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏపీ లింగోటం గ్రామంలో దళిత వాడలలో మురికి కాలువ నిర్మాణాలు సరిగ్గా లేక పోవడంతో దళితులు రోగాలతో అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన నేటికీ దళిత వాడలో అభివృద్ధి చెందలేదని అన్నారు. తక్షణమే మురికి కాలువ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీలు, ఎస్టీలు 50 కుటుంబాలు ఉండగా కేవలం 5 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని చాలామంది పేదలు దరఖాస్తు చేసుకున్న నేటి వరకు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాపాలన గ్రామసభలో వితంతు, వికలాంగులు, వృద్ధాప్య పెన్షన్ లకు వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిన పెన్షన్లు మంజూరు కావడం లేదని తక్షణమే అధికారులు స్పందించి అర్హులైన వారిని గుర్తించి పెన్షన్లను మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ కాలనీ ఏర్పడి 40 సంవత్సరాలు కడుస్తున్న కమ్యూనిటీ హాలు కోసం ఎన్నిసార్లు పాలకులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని, స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి వారి నిధుల నుండి కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాన్ని చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకు పెద్దులు సీనియర్ నాయకులు నన్నేసాహెబ్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సాతిరు శంకరయ్య,నాయకులు లక్ష్మయ్య, యాదమ్మ, అంతమ్మ, బిక్షం, పద్మ, నరసింహ, రమేష్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్వపల్లి ఎస్సైగా మధు బాధ్యతల స్వీకరణ

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం... ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని వెల్లడి

జాజిరెడ్డి గూడెం జూన్ 26 ప్రజా జ్యోతి: అర్వపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా మధు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడంతో పాటు, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.నూతన ఎస్సై మధును పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా జ్యోతి వార్తకు స్పందన...

మోతె జూన్ 25 (ప్రజాజ్యోతి ): రోడ్డుపై బస్సా..! బురదలో పడవా..! అనే కథనం జూన్ 18 ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితం కాగా. ప్రజల వాహనదారుల బాటసారుల కష్టాలను ఈ కథనంలో వివరించి తీరు ఆకట్టుకుంది. అధికారులను పాలకులను ప్రశ్నించగా కథనానికి



స్పందించిన అధికారులు, పాలకులు తీవ్రమైన గుంతలతో ఉన్న రోడ్డును మట్టి పోసి చదును చేసి వాహనదారులకు ప్రజా రవాణాకు కలిగే ఇబ్బందులను పరిష్కరించడంతో మండల కేంద్ర ప్రజలు ఆ రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు వాహనాలా డ్రైవర్లు ప్రజా జ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్‌కు దూరంతో భవిష్యత్తుకు చేరువ

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## సీఐ ఉపేందర్ రావు

## తుంగతుర్తి లో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ

తుంగతుర్తి, జూన్ 26,(ప్రజా జ్యోతి): యువత దేశానికి భవిష్యత్తు. మత్తు పదార్థాలు వారి జీవితాలను నాశనం చేస్తాయి. విద్యార్థులు డ్రగ్స్‌కు




దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణ, మంచి అలవాట్లతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి" అని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు పిలుపునిచ్చారు.శుక్రవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తుంగతుర్తి పట్టణంలో డ్రగ్స్ నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు.

తుంగతుర్తి సీఐ ఉపేందర్ రావు పర్యవేక్షణలో తుంగతుర్తి, మద్దిరాల, నూతన్‌కల్ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ర్యాలీలో స్థానిక పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో పట్టణ ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం నిర్వహించిన ప్రతిజ్ఞా కార్యక్రమంలో విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల ఎస్సై లు క్రాంతి కుమార్, వీరన్న , నాగరాజు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లు,అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ మద్దతు ప్రకటించారు.

# శియా ముస్లిం ల మాతం ప్రదర్శన

భువనగిరి,జూన్26 (ప్రజాజ్యోతి): మొహర్రం సందర్భంగా అశురా,10వ



రోజున, భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణం లో మాతం ప్రదర్శన చేపట్టారు. ముహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాం హస్సన్ హుస్సేన్, బలిదానాన్ని స్మరిస్తూ మాతం ప్రదర్శన పట్టణంలో,భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.జంఖానా గూడెం లోనిహజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లా,బీబీ కా ఆలం అశూర్ ఖానా వరకు,మాతం ప్రదర్శన కొనసాగింది.అదే విధంగా,రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చౌరస్తాలోని కర్బలా మైదానం,మాతం ప్రదర్శన మొదలై జలీల్ పూర,సమద్ చౌరస్తా ఖాజి మహేల్లా నుండి, దర్గా కమాన్ వద్ద ఉన్న ఖాసీం దూల పీర్ల చావడి వరకు వరకు కొనసాగింది.మాతం ప్రదర్శన లో పిల్లలు పెద్దలు,వృద్ధులు అనే తేడా లేకుండ,నోహలను పఠిస్తు షియా,ముస్లిం లు కత్తులతో ఎదను బాదు కుంటూ,ఇమామ్ హసన్ హుస్సేన్,బలిదానాన్ని స్మరిస్తూ రక్తం చిందించారు. షియా ముస్లిం మత పెద్ద ముశ్రఫైన్ అబ్బాస్ ధార్మిక సందేశం ఇచ్చారు.షియ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి లు సయ్యద్ రజా హుస్సేన్,సయ్యద్ కల్బె హుస్సేన్ మాట్లాడుతూ కర్బలాలో యుద్ధం జరిగే సమయం లో దొంగచాటుగా నమ్మించి మోసం చేసి మొహమ్మద్ ప్రవక్త ను మరియు, ఆయన మనవళ్ళు హసన్ హుస్సేన్ ను అలాగే, వారి మొత్తం కుటుంబ సభ్యులను,ఇస్లాం వ్యాప్తి చేసే తరుణంలో హతమార్చారని అన్నారు.నేడు ప్రపంచం లో ఇస్లాం మతం సజీవంగా ఉండటానికి ప్రదానం గా మొహమ్మద్ ప్రవక్త కుటుంబికులే కారణమని అన్నారు.వారు చేసిన బలి దానాల వల్లనే ఈరోజు ప్రపంచం అంత ఇస్లాం వ్యాప్తి చెందిందని,అటువంటి మహోన్నతమైన వారిని చంపడం తో వారి బలి దానాలను స్మరిస్తూ,మేము మాతం ప్రదర్శన నిర్వ హిస్తామని అన్నారు.పోలీస్ బందోబస్త్ కల్పించిన అధికారులకు మరియు పారిశుధ్య పనులు నిర్వహించి లైటింగ్ ఏర్పాట్లు చేసిన మున్సిపల్ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవా దములు తెలిపారు.ఈ కార్యక్రమం లో శియా అసోసియేషన్ ప్రతినిధులు లాయక్ అలి,హైదర్ అలి,అసర్ అహ్మద్ సజ్జాద్ హుస్సేన్,సయ్యద్ హుస్సేన్ అద్నాన్,అలాగే వక్ఫ్ ప్రొటెక్షన్ కామెటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

### నందిపేట్ మండలంలో
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**నందిపేట్,ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సాయాన్ని నందిపేట్ మండలంలోని ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. మండలంలోని శాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మిత కుటుంబ సభ్యులకు రూ.60,000, బజార్ కొత్తూర్ గ్రామానికి చెందిన సాయమ్మ కుటుంబ సభ్యులకు రూ.18,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ వెంకటేష్ అందజేశారు. శాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమండ్లు, కాంగ్రెస్ నాయకుడు అక్బర్, ఇతర పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. బజార్ కొత్తూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపు ముత్యం, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆపద సమయంలో తమకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## గ్రామాల్లో తహసిల్దార్ బాలయ్య బూత్ లెవెల్ అధికారులతో సూపర్వైజర్లతో బిఎల్వలతో ప్రచారం నిర్వహించిన బాలయ్య

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 26**

ఇందల్వాయి మండల కేంద్రంలోని స్టేషన్ తండ నల్లవెల్లి సిర్నపల్లి గ్రామాల్లో పోలింగ్ బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లకు సూపర్వైజర్లతో ) కలిసి శుక్రవారం ఎన్మరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్యోమేషన్ వారాలను పకడ్బందీగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు పంపిణీ ట్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బి ఎల్ ఓ లు యాప్ ద్వారా ఎన్యోమేషన్ ఫారాలు వివరాలను ఆన్లైన్లో ఖచ్చితంగా నమోదు చేయాలని. అలాగే ఆన్లైన్ ద్వారా ప్రింట్ తీసి ఎమోషన్ ఫారాలనే పంపిణీ చేయాలని ఆదేశించారు ఎన్ఆర్ఐ స్పెషల్ ఇంటెషన్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎనుమురేషన్



ఫారాలు పంపిణీ సజీవుగా జరిగేలా బిఎల్ఓ లకు అవసరమైన సూచనలు అందించినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిపిఓలు గ్రామ సర్పంచులు అంగన్వాడీ టీచర్లు కారోబార్లు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు





### కొడిచెర్ల గ్రామంలో "మన ఊరు - మన బాధ్యత - మన భద్రత"
# లో భాగంగా సమగ్ర అవగాహన సదస్సు



**కోటగిరి, జూన్ 26 , ప్రజా జ్యోతి.** పోతంగల్ మండలంలోని కొడిచెర్ల గ్రామంలో శుక్రవారం మన ఊరి మన బాధ్యత మన భద్రత భాగంగా స సమగ్ర అవగాహన సదస్సు శుక్రవారం. ఎస్సై శ్రీనివాస్ అవగాహన కల్పించారు గ్రామంలో ఉన్న ప్రజల అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కోటగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై జి. శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో... సమాజానికి ప్రధాన సవాళ్లుగా మారిన డ్రగ్స్ దుర్వినియోగం, పెరుగుతున్న సైబర్ మోసాలు మరియు రహదారి ప్రమాదాల గురించి గ్రామీణ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక యువత, గ్రామ పెద్దలు, మహిళలతో కలిపి సుమారు 80 నుండి 100 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. శ్రీనివాస్ గారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... మాదకద్రవ్యాల (డ్రగ్స్) వ్యసనానికి పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఎలా నాశనమవుతాయో, కెరీర్ మరియు సామాజిక భద్రత ఎలా దెబ్బతింటుందో వివరించారు. అనంతరం రహదారి భద్రతా నియమాల గురించి మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలు రక్షించుకోవడానికి ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. చివరగా, డిజిటల్ మోసాల (సైబర్ క్రైమ్స్) గురించిన అవగాహన కల్పిస్తూ... నకిలీ లింకులను ఎలా గుర్తించాలో, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో వివరించారు. సైబర్ ఆర్థిక నేరాలకు గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌కు ఫిర్యాదు చేయాలని గ్రామస్థులకు సూచించారు.

## ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్26:** ఏర్గట్ల మండల కేంద్రంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రిజర్వేషన్ పితామహుడు బహుజన చక్రవర్తి, భారతదేశంలో మొదటిసారి బలహీన వర్గాల ప్రజలకు తన రాజ్యంలో కొల్హాపూర్ సంస్థానంలో ప్రజలందరికీ న్యాయం చేకూరేలా బలహీన వర్గాలకు హక్కులు పొందేలా మొదటిసారి రిజర్వేషన్ 50% కల్పించడం జరిగింది, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్ రక్షక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రాజేష్ , బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, జేఏసీ మండల అధ్యక్షులు జుంగల గణేష్ ప్రధాన కార్యదర్శి సంగేపు ఆనంద్, ఉపాధ్యక్షులు సునీల్ బహుజన సంఘాల నాయకులు రేండ్ల రమేష్, గన్నారపు రాజేశ్వర్, ఎండి మునీర్, అట్లా పోచయ్య, ముని మాణిక్యం అశోక్, సాయన్న దొబ్బల మహేష్, రాందాస్, కిరణ్ జైపాల్,భరత్, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బర్ధిపూర్ ఓటర్ సర్వేలో తహసీల్దార్ విఠల్

**ప్రజాజ్యోతి. బోధన్ జూన్ 26..**

బోధన్ మండలంలోని పలు గ్రామాలలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బిఎల్ఓ లు ఎన్యూమరేషన్ ఫారంలను ఓటర్లకు అందజేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బోధన్ మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో బిఎల్ఓ చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియలో బోధన్ తహసీల్దార్ విఠల్ పాల్గొని ఓటర్లకు ఫారాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారం ను భర్తీ చేసి బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నూతనఅధ్యక్షుడికి సన్మానం





**ఇందల్వాయి ప్రజాజ్యోతి**

ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన చింతల కిషన్ను మండల పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ తో పాటు పలువురు నాయకులు శుక్రవారం ఆయన ఫామ్ హౌస్ లో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి అభినందనలు తెలియజేసి నాయకులు పార్టీ మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీలో ప్రతి నాయకుడిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చింతల కిషన్ మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. తనను మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. మండల నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బిజెపి బిఆర్ఎస్ నిరాధార విమర్శలు చేయడం తగదని ఆయన అన్నారు. సహకరించకపోయినా పర్వాలేదని. కానీ అభివృద్ధి కార్యక్రమాలపై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. యూరియా ఎరువుల కొరత అంశాన్ని ప్రస్తావిస్తూ గతంలో సజీవుగా లభించిన యూరియా ఇప్పుడు ఎందుకు సమస్యగా మారిందో బిజెపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని. తగిన సమయంలోనే తగిన తీర్పు ప్రజలే ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ సీనియర్ నాయకులు దశరథ్ కదారి సర్పంచ్ రోహిత్ గౌడ్. రాములు. బొక్క గంగాధర్. సర్పంచ్ శ్రీనివాస్. బైరయ్య. నారాయణ. కాంట్రాక్టర్ మోతిలాల్. మాజీ సర్పంచ్ బలరాం నాయక్. ఆనంద్. పాశం నరేష్. దిలీప్. మండల పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మండలాల అధ్యక్షులు
# ప్రజా ప్రతినిధులు ఓటరు నమోదు సర్ కార్యక్రమంలో పాల్గొనాలి

– ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ ఓట్లను కాపాడుకోవాలి – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి కోరారు



**డిచ్‌పల్లి, ప్రజాజ్యోతి జూన్ 26:** రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయించాలని నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్ రెడ్డి పిలుపునిచ్చారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 38 మంది మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు. అలాగే నిజాంబాద్ రూరల్, నిజాంబాద్ నియోజకవర్గాలకు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత రాఘవేందర్‌ను ఎస్ఐఆర్ ఇన్‌చార్జిగా నియమించినట్లు వెల్లడించారు. బీజేపీ పాలనలో లేని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించి కాంగ్రెస్‌కు చెందిన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. తెలంగాణలో కూడా అలాంటి కుట్రలు జరిగే అవకాశముందని పేర్కొంటూ, ప్రతి మండల అధ్యక్షుడు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించి కాంగ్రెస్‌కు మద్దతుగా ఉన్న ప్రతి ఓటరిని నమోదు చేయించాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో బలోపేతంగా పనిచేస్తోందని, రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతోందని, భవిష్యత్తులో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఓట్లను తొలగించే కుట్రలను ప్రతి కార్యకర్త అప్రమత్తంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రతి పేద కుటుంబ ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని చెప్పారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. స్విస్ బ్యాంకుల్లోని నల్లధనాన్ని దేశానికి తీసుకొస్తామని చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగ యువతను నిరాశపరిచారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలన అనంతరం రాష్ట్రంపై సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని ఆరోపించారు. ఆ పాలనలో గ్రామాల్లో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, సామాజిక భద్రతా పెన్షన్లు, సన్న బియ్యం, రైతు భరోసా, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి కార్యకర్త ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితా రాఘవేందర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు అపర్ణకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తారాచంద్ నాయక్, రత్నాకర్ గౌడ్, ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల కిషన్ ,డిచ్పల్లి మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నరసయ్య, శ్రీనివాస్ గౌడ్, పెద్దోళ్ల లక్ష్మయ్య, దండగుల సాయిలు, కదారి గట్టు,ములుగురి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాణాకలాన్‌లో గ్రామదేవతలకు మహాభిషేకం





**ఎడపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో గ్రామదేవతలకు శుక్రవారం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో గంగ నీటితో మహాభిషేకం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య గ్రామదేవతలకు గంగనీళ్లతో మహాభిషేకం చేసి సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామాభివృద్ధితో పాటు ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల సురేష్, పాల్దె రాజారెడ్డి, బిల్లా అనిల్, గుండ శ్రీనివాస్, సూర కిరణ్, దేవేందర్, పాల్దె శ్రీనివాస్, సాకలి లడ్డు, సంతోష్, ముఖేష్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఒకటే నోటిఫికేషన్ రెండు రకాల పెన్షన్లు

2003 డిఎస్సి గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరి శేఖర్



**హైదరాబాద్ జూన్ 26 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003లో విడుదలైన ఒకే నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల జీవితాల్లో రాష్ట్ర విభజన తర్వాత పెన్షన్ పరంగా భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కుకునూరు శేఖర్ అన్నారు. గజ్వేల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ ఉపాధ్యాయుల పట్ల మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం 10,000 మంది ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లుతూ సుప్రీంకోర్టులో స్పెషలు పిటిషన్ వేయడం చాలా దిగ్భ్రాంతి కలిగిస్తుందన్నారు. 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల సుదీర్ఘ నిరీక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెరదించిందినీ, నోటిఫికేషన్ 2003లో వచ్చినప్పటికీ, నియామకాలు 2004 సెప్టెంబర్ తర్వాత జరగడంతో నిర్బంధంగా వారికి సి.పీ.ఎస్ అమలు చేశారాని,అయితే, నోటిఫికేషన్ తేదీని ప్రామాణికంగా తీసుకుంటూ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57/4,57/5 మెమోలను పరిగణనలోకి తీసుకొని వీరందరినీ పాత పెన్షన్ స్కీమ్ ఓపిఎస్ పరిధిలోకి తీసుకువస్తూ ఏపీ క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో మాత్రం 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా మారిందినీ గతంలో ఉన్న ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ మొర ఆలకించకపోవడంతో ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తెలంగాణ హైకోర్టు ఉపాధ్యాయుల పక్షాన నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 10,000 మంది ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ ఓ పి ఎస్ వర్తింపజేయాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను గౌరవించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాల్సిన బాధ్యత కలిగిన తెలంగాణ ప్రభుత్వం... ఆ తీర్పును అమలు చేయకపోగా,దానిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్ పి దాఖలు చేసి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. న్యాయంగా దక్కాల్సిన హక్కు కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న ఉపాధ్యాయులకు ఈ నిర్ణయం తీవ్ర నిరాశను మిగిల్చిందనీ,ఏపీ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి క్యాబినెట్ ఆమోదం తెలిపితే... తెలంగాణలో మాత్రం కోర్టు తీర్పులు ఉన్నా సరే, కాలయాపన చేసే ధోరణి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ నిరీక్షణతో అలసిపోయిన ఉపాధ్యాయులను, మళ్లీ దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) చుట్టూ తిరిగేలా చేయడం వారిని మానసిక, ఆర్థిక క్షోభకు గురిచేయడమే అవుతుందన్నారు. ఒకే నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొంది, కేవలం భౌగోళిక సరిహద్దుల వల్ల ఒక చోట ఓపీఎస్, ఇంకోచోట సీపీఎస్ పరిధిలో ఉండిపోవడం ఉపాధ్యాయుల పట్ల చూపిస్తున్న వివక్షకు నిదర్శనం మని విద్యా వ్యవస్థకు వెన్నెముక లాంటి ఉపాధ్యాయుల పట్ల తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకొని సుమారు 10,000 మంది తెలంగాణ ఉపాధ్యాయుల కుటుంబాల్లో పాత పెన్షన్ వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు.

### ఈ నెల 28నుండి
# పల్స్ పోలియో కార్యక్రమం

**ప్రజాజ్యోతి. బోధన్ జూన్ 26 :** బోధన్ డివిజన్ పరిధిలో జూన్ 28, 29, 30 తేదీలలో పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉప వైద్య,ఆరోగ్య అధికారి, డా.విద్యా రణ్వాల్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ప్రధాన లక్ష్యమని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. జూన్ 28 (మొదటి రోజు) ఆదివారం డివిజన్‌లో ఏర్పాటు చేసిన 84 పల్స్ పోలియో బూత్‌లలో 0--5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయబడతాయని పేర్కొన్నారు. జూన్ 29, 30 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి, బూత్‌లకు రాని, పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి ఇంటి వద్దే పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎన్.జి.ఓ.ఆరోగ్య సిబ్బంది, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొంటారని చెప్పారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజాన్ని కొనసాగించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జూన్ 28న పిల్లలను సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని, అలాగే జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికి వచ్చే ఆరోగ్య బృందాలకు పూర్తి సహకారం అందించాలని తల్లి తండ్రులను ఆమె కోరారు.

## గురుకుల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి




**హైదరాబాద్ జూన్ 26 ,(ప్రజాజ్యోతి):** గురుకుల పాఠశాలలో భోజన నాణ్యతపై ప్రశ్నించిన విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీనివాస్ అవమానకరంగా మాట్లాడి మానసికంగా వేధిస్తున్నారని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాచారం శేఖర్,జిల్లా కార్యదర్శి గుడికందుల రవి లు ఆరోపించారు. గజ్వేల్--ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డులోని వర్గల్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌పై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాచారం శేఖర్, జిల్లా కార్యదర్శి గుడికందుల రవి మాట్లాడుతూ హాస్టల్‌లో పనిచేస్తున్న వాచ్‌మన్ పెద్ద విద్యార్థులకు మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలు అందజేస్తున్నాడని ఉపాధ్యాయులు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రిన్సిపల్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అతనికి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులపై కఠినంగా వ్యవహరించే ప్రిన్సిపల్ తాను మాత్రం విధులకు సక్రమంగా హాజరు కాకుండా రాత్రి వేళల్లో వచ్చి సంతకాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రిన్సిపల్ వ్యవహారశైలి కారణంగా హాస్టల్ వాతావరణం దెబ్బతిని విద్యార్థులు టీసీలు తీసుకుని వెళ్లిపోతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# గర్భిణీలకు ప్రోటీన్ ఫుడ్ కిట్లు పంపిణీ

- సొంత నిధులతో సేవా కార్యక్రమం చేపట్టిన
- నర్సాపూర్ కాంగ్రెస్ తాలూకా ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి
- కౌడిపల్లి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి
- జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్26**
నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ ఫుడ్ (న్యూట్రిషన్) కిట్లను పంపిణీ చేశారు. కౌడిపల్లి సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చందం కృష్ణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ మహిళలలకు న్యూట్రిషన్ కిట్లను రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయకుండా, మిగిలిన కాలమంతా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. కౌడిపల్లి గ్రామానికి అత్యవసరంగా అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఆవుల రాజిరెడ్డిని కోరారు. నర్సాపూర్ కాంగ్రెస్ తాలూకా ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గర్భిణీ మహిళలకు ప్రోటీన్ ఫుడ్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో ఎంత డబ్బు ఖర్చు చేసినా ప్రజాసేవ ద్వారా వచ్చే పేరు, తృప్తి మరేదానితో రాదన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం తన లక్ష్యమని చెప్పారు. రాజకీయ విభేదాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీహెచ్‌ఎస్ ని ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గౌడ శ్రీనివాస్ గుప్తా, కౌడిపల్లి ఉపసర్పంచ్ సీతా మల్లికార్జున్ గౌడ్, సర్పంచులు ప్రవీణ్ రెడ్డి, నాయకులు శాఖయ్య, పాషా, రాములు, రాయగిరి పాము శేఖర్, మహేందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, శంకర్ నాయక్, కౌడిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్, వివిధ గ్రామాల గర్భిణీ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- విగ్రహ ప్రతిష్ఠలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్ జూన్ 26 : (ప్రజాజ్యోతి)** గ్రామదేవతల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి కోరుకున్నారు. చిన్నశంకరంపేట మండలంలోని రామాయపల్లి గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేణుక తిరుపతి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, చెన్నెపల్లి సర్పంచ్ భూమయ్య, మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, మండల నాయకులు గోండా స్వామి, పడాల శ్రీనివాస్, కుంట నరేష్, వెంకటరామిరెడ్డి, కిష్టారెడ్డి, మల్లేశం, వెంకటేశం, అత్తెల్లి నాగరాజు, బైండ్ల రాజకుమార్, సంతోష్, రంజిత్‌తో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.





# కొమురవెల్లి మండలంలో మళ్లీ బావుల వైర్ల చోరీ

- ఒకే నెలలో మూడోసారి దొంగల బీభత్సం.. రైతుల్లో ఆందోళన

**కొమురవెల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి):-**
మండలంలోని కిష్టంపేట గ్రామపంచాయతీ శివారులో గుర్తుతెలియని దొంగలు మరోసారి బీభత్సం సృష్టించారు. గురువారం రాత్రి సమయంలో వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్ల విద్యుత్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేసింది. గ్రామానికి చెందిన రైతులు ఎక్కలదేవి బాలయ్య, దిశెట్టి నర్సయ్య, దిశెట్టి కిట్టయ్య, ఏర్పుల మల్లయ్య, కనుగుల కుమార్, కనుగుల సతీష్, కడమంచి యాదయ్య, గంగుల కనకయ్య, గంగుల బాలయ్యలకు చెందిన వ్యవసాయ బావుల వద్ద ఉన్న సుమారు 500 మీటర్ల విద్యుత్ వైరును దొంగలు అపహరించినట్లు రైతులు తెలిపారు. ఇప్పటికే ఒకే నెలలో మూడుసార్లు బావుల వద్ద వైర్ల చోరీలు జరగడంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పంటల సాగుకు అవసరమైన మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బాధిత రైతులు శుక్రవారం కొమురవెల్లి పోలీస్‌స్టేషన్లో పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాత్రి సమయంలో గ్రామ శివారులో పోలీస్ పహారా పెంచి, దొంగలను త్వరగా పట్టుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.





## నేటి నుంచి నంగునూరులో
# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్ఠ

- శ్రీ వినాయక స్వామి
- శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహ పరిరక్షణ

**నంగునూరు,జూన్ 26(ప్రజా జ్యోతి):-**
మండల కేంద్రమైన నంగునూరులో సుమారు వేయి సంవత్సరాల కిందట రాష్ట్రకూటుల పాలనా కాలంలో నంగునూరులో పవిత్రమైన శివలింగం ప్రతిష్ఠించి, భవ్యమైన శివ పంచాయతన ఆలయం నిర్మించారు. శైవ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించే ఈ ఆలయం అనేక శతాబ్దాలుగా భక్తుల పూజలు స్వీకరిస్తూ ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందుతోంది. అదే కాలంలో ఆలయానికి అనుబంధంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించారు. ఆంజనేయస్వామి భక్తులకు అభయాన్ని ప్రసాదిస్తూ గ్రామ రక్షక దేవతగా కొలువుదీరాడు. ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠించగా, శతాబ్దాల పాటు ఈ క్షేత్రం భక్తి వైభవాన్ని చాటింది. కాల గమనంలో ప్రకృతి ప్రభావం, శిథిలావస్థ కారణంగా ఆలయ నిర్మాణాలు దెబ్బ తిన్నాయి. ఈ నేపథ్యంలో భక్తుల ఆకాంక్షల మేరకు, శ్రీ మదనానంద స్వామి వారి దివ్య ఆదేశాలు, ఆశీస్సులతో పురాతన దేవాలయాల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. దాతలు, గ్రామస్థులు, భక్త జనుల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ విస్తరణతో పాటు దేవతామూర్తుల పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆలయ మహిమను మరింత పెంపొందించేందుకు 21 అడుగుల ఎత్తైన నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నంగునూరులోని చౌడు చెరువు కట్ట సమీపంలో సుమారు నాలుగు వందల సంవత్సరాల నాటి శ్రీ వినాయక స్వామి విగ్రహం, శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహం వెలుగులోకి వచ్చాయి. దీనిని విశేషమైన దైవ సంకేతంగా భావించిన గ్రామస్థులు పురాతన చరిత్రను స్మరింపజేస్తున్న ఈ విగ్రహాలను శాస్త్రోక్తంగా పరిరక్షించాలని నిర్ణయించారు. ఈ దివ్య సంకల్పంలో భాగంగా పునర్నిర్మాణం పూర్తయిన దేవాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవాలు, శ్రీ వినాయక స్వామి, శ్రీ దాసాంజనేయ స్వామి, విగ్రహాల పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. పురాతన అభయాంజనేయ స్వామి దేవాలయానికి చెందిన ధ్వజ స్తంభాన్ని శ్రీ వినాయక స్వామి, శ్రీదాసాంజనేయ స్వామి విగ్రహాల వద్ద నిలపడం ద్వారా చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పించారు.

**నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు**
నంగునూరు లోని అభయాంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్ఠ, చౌడు చెరువు వద్ద వెలుగులోకి వచ్చిన నాగు వందల ఏళ్ల కిందటి గణపతి, దాసాంజనేయ విగ్రహాల పరిరక్షణ ఉత్సవాలను ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అభయాంజనీయ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ నిర్వహణ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జన మంచి సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. 27వ తేదీన ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, మాతృకా దేవనాంది, కంకణ ధారణం, అఖండ దీపారాధన, రిత్విక్వరణం, యోగిని, వాస్తు నవగ్రహ, భద్రమండపారాధనలు, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ఠ, ఆవాహిత దేవతా హోమం, మూల మంత్ర హోమములు, జలాధివాసం, అధివాసహవనం, అవధారయలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 28వ తేదీన ఆవాహిత దేవతా పూజ, ధాన్యాధివాసం, అధివాసహవనం, సూక్తాదిహవనం, మూల మంత్ర హోమం, పుష్ప, ఫల, శయ్యాధివాసం, అధివాసహోమం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 29వ తేదీన ఆవాహితదేవతా పూజ, యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసము, పూర్ణాహుతి, ఆశీర్వాదము, అన్న ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.









# ప్రభుత్వం ప్రకటించిన జీవన భృతి అమలు చేయాలి

- తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాస్కర్
- జూన్ 29న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు

**తొగుట, జూన్ 26 (ప్రజాజ్యోతి):**
రాష్ట ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీడీ కార్మికులకు నాలుగు వేల పదహారు రూపాయల జీవనభృతి, రిటైర్మెంట్ పెన్షన్ ఆరు వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.భాస్కర్ డిమాండ్ చేశారు. తొగుట మండల కేంద్రంలో బీడీ కార్మికుల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులందరికీ జీవన భృతి, రిటైర్మెంట్ పెన్షన్ పెంచాలని కోరుతూ ఈ నెల 29 న జిల్లా కలెక్టరేట్ వద్ద జరుపతలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో బీడి పరిశ్రమపై ఆధారపడి సుమారు ఏడు లక్షల మంది బీడీ కార్మికులు పని చేస్తున్నారని, బీడీ కార్మికుల ఓట్లతో గెలవడం కోసం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికులందరికి జీవనభృతి ఇస్తామని, ప్రస్తుతం ఇస్తున్న జీవన భృతిని నాలుగు వేల పదహారు రూపాయలకు పెంచుతామని ప్రకటించిందని తెలిపారు. రెండున్నర సంవత్సరాలు గడిచిన బీడీ కార్మికుల జీవన భృతి కొరకు పట్టించుకోలేదనీ విమర్శించారు. అనారోగ్య సమస్యలను లెక్కచేయకుండా ఏళ్ళ తరబడి బీడీలు చుట్టిన బీడీ కార్మికులు ఆర్థికంగా చితికిపోతున్నారనీ పని దినాలు తగ్గిపోయి, ఉపాధి అవకాశాలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో కుటుంబ పోషణ భారంగా మారిందని సంవత్సరాల తరబడి బీడీలు చేసిన కార్మికులకు రిటైర్మెంట్ ఫెన్షన్ వందల్లో మాత్రమే వస్తున్నదని, రిటైర్మెంట్ పెన్షన్ ను ఆరు వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బీడీ కార్మికులందరికి జీవన భృతి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూన్ 29న సోమవారం నాడు జరిగే సిద్ధిపేట జిల్లా కలెక్టరేట్ ధర్నాలో జిల్లాలోనీ బీడీ కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ తొగుట మండల కన్వీనర్ ఏ.వసంత, బీడీ కార్మికులు హేమలత, అరుణ, లావణ్య, కవిత, జ్యోతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## భూ వివాదంలో వేధింపులు
# తాళలేక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య: దుద్దెడలో విషాదం

**కొండపాక జూన్ 26 (ప్రజా జ్యోతి):-**
భూ వివాదంలో వేధింపులు తాళలేక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండపాక మండలం దుద్దెడలో శుక్రవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు మృతుడు రాసిన సూసైడ్ నోట్ భార్య సంధ్యారాణి ఫిర్యాదు, స్థానికులు అందించిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. దుద్దెడ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుత వార్డు సభ్యుడు గుండెల్లి ఆంజనేయులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. గత కొన్ని రోజుల నుంచి గ్రామంలో విక్రయించిన భూమి విషయంలో వివాదం తలెత్తింది. ఇటీవల ఆయనతోపాటు పలువురు కలిసి అమ్మిన భూమి విషయంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఈనెల ఆరు న 9 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఈ క్రమంలో ఇంటికి వచ్చిన ఆంజనేయులు శుక్రవారం ఉదయం తన వద్ద ఉన్న ఫోన్లను ఇంటి వద్దనే ఉంచి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయాడు. భార్య , కూతురు చూసేసరికి ఆంజనేయులు కనపడకపోవడంతో ఆందోళన గురై తెలిసిన వారిని అడిగారు. కొద్దిసేపటికి ఆంజనేయులు తన ఫామ్ హౌస్ లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయాడని సమాచారం అందింది. దాంతో భార్య సంధ్యారాణి కూతురు ప్రసన్న లక్ష్మి కుటుంబ సభ్యులంతా వెళ్లి చేసేసరికి అప్పటికే చనిపోయాడు. అక్కడ ఉన్న టేబుల్ పై సూసైడ్ నోటు రాసినట్టు భార్య సంధ్యారాణి ఫిర్యాదులో పేర్కొంది. సంఘటన స్థలానికి త్రీటౌన్ పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆంజనేయులు మృతితో గ్రామంలో విషాదం ఏర్పడింది. పెద్ద ఎత్తున 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలి వెళ్లారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు 3 టౌన్ పోలీసులు తెలిపారు.



**వేధింపులే తన భర్త చావుకు కారణం**
భూ వివాదంలో తన భర్తను ఉద్దేశపూర్వకంగా నేరస్తుడిని చేసి వేధింపులకు గురి చేశారని ఆంజనేయులు భార్య సంధ్యారాణి తన ఫిర్యాదులో పేర్కొంది. భూ సమస్య విషయంలో కొందరు రాజీ సమయంలో కొందరు రెచ్చగొట్టి ఇబ్బందులకు గురి చేశారని అందులో పేర్కొంది. ఈ విషయాన్ని తనతో చెప్పి బాధపడ్డాడని తెలిపింది. దానికి భూమి మొత్తం అమ్మి సరిపోకపోతే తన బంగారాన్ని అమ్మి ఎలాంటి గొడవ లేకుండా చేసుకొని ప్రశాంతంగా ఉందామని కూడా తాను చెప్పినట్టు ఆమె పేర్కొంది. ఉద్దేశపూర్వకంగా తన భర్త చావుకు కారణమైన ఏడుగురు వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది.

## తాండూరు ఓటర్ జాబితాలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేరు నమోదు

- ఎమ్మెల్యే నివాసంలో నమోదు పత్రాన్ని అందజేసిన సర్ అధికారులు
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :** కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తాండూరు పట్టణం బూత్ నంబర్ 119 శాంతినగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నివాసంలో సంబంధిత బి ఎల్ ఓ అధికారి యం .స్వాతి ద్వారా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 25 నుండి జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను సూచించారు. అర్హత కగిలిన ప్రతి ఒక్కరు కూడ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, బిఎల్‌వో, బిఎల్ఎ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువులో ఐక్యతకు ప్రతీకగా మొహరం వేడుకలు..

- భక్తి, సోదరభావంతో ఘనంగా నిర్వహణ





**మోమిన్ పేట్ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం దుర్గం చెరువు గ్రామంలో మొహరం పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, గ్రామ పెద్దలు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మొహరం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, సంప్రదాయ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని శాంతి, సౌభ్రాతృత్వం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకోవడంతో గ్రామంలో ఆప్యాయత, ఐకమత్యం వెల్లివిరిసింది. మతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి పండుగలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ వేడుకలు గ్రామంలో సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావానికి నిదర్శనంగా నిలిచాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. మొహరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో, ఉత్సాహభరితంగా ముగియగా, గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడింది. గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీలో తొందరెందుకు

- అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే ఊరుకోం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ శివారులో నిర్మాణం దశలో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, పారదర్శకంగా అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేవిదంగ అధికారులు చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు సంతోష్ గౌడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా పూర్తికాలేదని ఇలాంటి పరిస్థితుల్లో హడావుడిగా ఇళ్లను కేటాయించడంతో నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. గతంలో కూడ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచనల మేరకు మున్సిపల్ లోని అన్ని వార్డులలో క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి, అర్హుల జాబితాను సిద్ధం చేసిన తర్వాతే ఇళ్లను కేటాయిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు చాలా వార్డుల్లో క్షేత్రస్థాయి విచారణ జరగలేదన్నారు.ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న కొందరు కూడా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసినట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, నిజంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను మాత్రమే అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.నేడు జరగబోయే డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి, ప్రతి వార్డులో పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్హుల తుది జాబితాను సిద్ధం చేయాలన్నారు.అనంతరం నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత మాత్రమే పూర్తి పారదర్శకతతో అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేయాలనే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

కొత్తూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర్ర శంకర్ రెడ్డి కుమారుని పెళ్లికి రావాలని ఆహ్వానం



**కొత్తూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** హైదరాబాదులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మొర్ర శంకర్ రెడ్డి కుమారుని పెళ్లి వచ్చేనెల 01వ తేదీన మౌర్య పరిణయ విభూ కన్వెన్షన్ హాల్ కర్నూల్ లో జరిగే కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, బండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం హత్యాయత్నం-సహకరించిన

# మరో ఇద్దరిపై చర్య తీసుకోవాలి

- అనాథలుగా మారిన ఇద్దరు చిన్న పిల్లలు
- సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం మల్రెడ్డిపల్లి కి చెందిన అరుణ అనే మహిళపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి సహకరించిన మరో ఇద్దరు వ్యక్తులపైన కూడ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప మాట్లాడుతూ తాండూర్ పట్టణం మల్ రెడ్డిపల్లికి చెందిన ప్రవీణ్ కుమార్ 22 సంవత్సరాల వ్యక్తి బాబాయ్ కి చెందిన ఆస్తి కూడా తనకే దక్కాలనే దురుద్దేశంతో బాబాయి భార్య అయిన చిన్నమ్మ అరుణ ను రోకలితో అత్యంత దారుణంగా దాడి చేసి చనిపోయిందని నిర్ణయించుకున్న నేరస్తుడు పట్టణ పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందేనని గుర్తు చేశారు. అక్కడే ఉన్న నేరస్తుడి తల్లిదండ్రులు మిట్ట వెంకటప్ప, తల్లి గంగమ్మ లు ఘటన స్థలంలో ఉన్నా కూడా ప్రవీణ్ కుమార్ ను అడ్డుకోకపోవడంతోనే దాడి జరిగిందని విమర్శించారు. వరుసకు చిన్నమ్మ అయిన మిట్ట అరుణపై భూమి తగదాలతో నేరస్తుడు ప్రవీణ్ కుమార్ రోకలి కర్రతో విపరింతగా దాడి చేసి రెండు చేతులను కూడ విరిగినట్లు వైద్యులు చెప్పారని గుర్తు చేశారు. తలలోని చిన్న మెదుడుకు బలమైన గాయమైందని దీంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చావుబ్రతుకుల మధ్య అరుణ ఉన్నట్లు తెలిసిందని గుర్తు చేశారు. భర్త అమాయకుడు కావడం ఇద్దరు ఆడపిల్లలు కావడంతో హస్తి మొత్తం తనకే దక్కాలనే ప్రవీణ్ కుమార్ ఆమెపై దాడి చేయడం జరిగిందని చెప్పారు. దీంతో ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా మారారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ దాడికి ప్రోత్సహించిన తండ్రి వెంకటప్ప,తల్లి గంగమ్మ తోడు కావడంతోనే ప్రవీణ్ కుమార్ చిన్నమ్మ అరుణపై దాడి చేయడం జరిగిందని అట్టి వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, టి ఎస్ ఎం హెచ్ పి ఎస్ తాండూర్ ఇంచార్జ్ మహ్మద్ సాదిక్,నాయకులు బాలప్ప, రాజకుమార్ ఉన్నారు.

## మాదకద్రవ్యాలు మహమ్మారి నుండి యువత భవిష్యత్తు కాపాడాలి








- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 26( ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలంగాణా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో 2కెరన్ తో పాటు అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, "డ్రగ్స్ అనేది ఒక మహమ్మారి. సరదాగా ప్రారంభమై వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుంది. ముఖ్యంగా యువత డ్రగ్స్ అనే సాలెగూడు ఉచ్చులో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు" అని హెచ్చరించారు. ఇంట్లో ఒక్కరు డ్రగ్స్‌కు బానిసైతే ఆ కుటుంబం మొత్తం తీవ్రంగా ప్రభావితమవుతుందని, ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. డ్రగ్స్ వినియోగదారులకు సమాజంలో గౌరవం తగ్గిపోతుందని, అన్ని విధాలా నష్టాలే కలుగుతాయని స్పష్టం చేశారు. డ్రగ్స్ వాడుతున్న వారిని గమనిస్తే వారికి అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పీకర్ సూచించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్పీకర్ 2కె రన్‌కు జెండా ఊపి ప్రారంభించగా, బ్లాక్ గ్రౌండ్ నుంచి ఎంఆర్పీ చౌరస్తా వరకు రన్ నిర్వహించారు.

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తదితరులు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, నివారణ చర్యలపై వివరించారు. అదేవిధంగా గురువారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజు గూటూరు, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహా రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## 'సర్' ప్రక్రియకు కాంగ్రెస్ సంపూర్ణం మద్దతు



**తాండూరు జూన్ 26 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని సర్ తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పక్రియలో భాగంగా మండలంలోని గౌతాపూర్,చెంగోల్,జినుగ్తుర్తి, మల్కాపూర్ తదితర గ్రామాలలో ప్రజలకు, కార్యకర్తలకు అవగాహన కల్పించామని చెప్పారు. తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జాదవ్ ధారసింగ్ నాయక్, మండల ముఖ్య నాయకులు కలిసి బిఎల్వోలు, బి ఎల్ ఎలకు అవసరమైన ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు బూత్ లేవెల్ ఏజెంట్ లు చురుకుగా పాల్గొని బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రతి ఒక్కరి ఓటును కాపాడాలని సూచించారు. ఎటువంటి సమస్యలు తలెత్తిన సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరీశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, మాజీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప, గ్రామ సర్పంచ్ జెన్నె సృజన, సీనియర్ నాయకులు మల్కాపూర్ జనార్ధన్ రెడ్డి, రాజు పటేల్, రాము చెంగోల్, బోయిని నర్సింలు, అజ్మత్ అలీ, రషీద్, కోతి గోపాల్, గోపాల్ రెడ్డి, బందెప్ప, మౌలానా, శ్రీనివాస్, మల్లేష్, రఘునాథ్ రెడ్డి, పందరి, జగదీష్ గౌడ్, అజమ్ పాషా, శాంతప్ప, తదితరులు ఉన్నారు.

## భారతదేశంలోని బెంగళూరు గోవాలో రెండు హోటళ్లను ప్రారంభం

- ఆసియా పసిఫిక్‌లో స్పార్క్ బై హిల్టన్ ఆవిర్భావాన్ని హిల్టన్ ప్రకటించింది
- రాబోయే కొన్నేళ్లలో దేశవ్యాప్తంగా 150 స్పార్క్ బై హిల్టన్ హోటళ్లను ప్రారంభించాలని







**శేరిలింగంపల్లి,జూన్ 26 (ప్రజాజ్యోతి) :** హిల్టన్ బెంగళూరు,గోవాలో స్పార్క్ బై హిల్టన్ హోటళ్ల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది, దీనితో ఈ బ్రాండ్ ఆసియా పసిఫిక్‌లోకి ప్రవేశించింది. దేశవ్యాప్తంగా 150 స్పార్క్ బై హిల్టన్ హోటళ్లను ప్రారంభించేందుకు ఆలివ్ హాస్పిటాలిటీతో హిల్టన్ కుదుర్చుకున్న వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా ఈ ప్రారంభోత్సవాలు జరిగాయి. 2023లో ప్రారంభించబడిన స్పార్క్ బై హిల్టన్, ప్రపంచవ్యాప్తంగా హిల్టన్ యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌లలో ఒకటి. అందుబాటు ధరలో నమ్మకమైన,నాణ్యమైన బసను కోరుకునే ప్రయాణికుల డిమాండ్‌ను తీర్చడానికి ఇది రూపొందించబడింది. విస్తృతమైన వినియోగదారుల అంతర్దృష్టుల మద్దతుతో, ఈ బ్రాండ్ స్థిరపడిన మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో వేగంగా విస్తరించింది. యూఎస్, యూకే, కెనడా, ఇతర అంతర్జాతీయ మార్కెట్లలో 240కి పైగా హోటళ్లు పనిచేస్తుండగా, దాదాపు 230 ప్రాపర్టీలు నిర్మాణ దశలో ఉన్నాయి.భారతదేశంలో దీని ప్రారంభం, స్పార్క్ బై హిల్టన్ యొక్క ప్రపంచవ్యాప్త విస్తరణలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది.ఇది సౌకర్యం లేదా సేవలో రాజీ పడకుండా,సరళత, స్థిరత్వం,విలువను ఎక్కువగా కోరుకునే మధ్యతరగతి ప్రయాణికుల పెరుగుతున్న విభాగానికి హిల్టన్ యొక్క విశ్వసనీయమైన ఆతిథ్య ప్రమాణాలను అందిస్తోంది.స్పార్క్ బై హిల్టన్ బెంగళూరు మారతహళ్లి ఔటర్ రింగ్ రోడ్, 82 గదులు గల ఈ హోటల్, నగరంలోని అత్యంత చురుకైన వాణిజ్య, సాంకేతిక కారిడార్లలో ఒకటైన మారతహళ్లి నడిబొడ్డున ఉంది. ఇది ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ ఇండస్ట్రియల్ పార్క్,ఎంబసీ టెక్ విలేజ్, ఎకో వరల్డ్, సలార్‌పురియా సాఫ్ట్‌జోన్ హీలియోస్ టెక్ పార్క్‌లకు ఆనుకొని ఉంది. నగరంలోని ఈ ప్రాంతానికి ప్రత్యేకతను ఇచ్చే కార్పొరేట్ ఎం ఐ సి ఈ డిమాండ్‌కు అనుగుణంగా సేవలు అందించడానికి ఈ హోటల్ సరైన ప్రదేశంలో ఉంది.మరోవైపు, 64 గదుల స్పార్క్ బై హిల్టన్ గోవా కలంగుటే, భారతదేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన విహార ప్రదేశాలలో ఒకటైన గోవాకు ఈ బ్రాండ్‌ను తీసుకువస్తోంది. ఇది విహార యాత్రికులు, గ్రూప్ బసలు, కార్పొరేట్ ఆఫ్-సైట్‌లు,ట్రావెల్ ఏజెంట్ల నుండి వచ్చే డిమాండ్‌ను తీరుస్తుంది. హిల్టన్, సౌత్ ఏషియా రీజినల్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అయిన జుబిన్ సక్సేనా మాట్లాడుతూ....ఆధునిక భారతీయ ప్రయాణికుడు వేగంగా అభివృద్ధి చెందుతున్నాడు. అతిథులు నాణ్యత, సౌకర్యం,స్థిరత్వాన్ని అందించే బ్రాండెడ్ బసలను ఎక్కువగా కోరుకుంటున్నారు. స్పార్క్ బై హిల్టన్ ఆ అవసరాన్ని నేరుగా తీరుస్తుంది, మరియు ఆలివ్ హాస్పిటాలిటీతో మా భాగస్వామ్యం ఈ మార్కెట్‌కు తగిన వేగంతో ముందుకు సాగడానికి మాకు ఒక వేదికను అందిస్తుంది. ఈ మొదటి రెండు ప్రారంభోత్సవాలతో, హిల్టన్ యొక్క విశ్వసనీయ సేవా ప్రమాణాలను కొనసాగిస్తూనే,నేటి ఆచరణాత్మక ప్రయాణికుడికి బలంగా నచ్చే ఒక ఉత్పత్తిని మేము పరిచయం చేస్తున్నాము. భారతదేశంలో ప్రారంభం కోసం,స్పార్క్ బై హిల్టన్‌ను స్థానిక ప్రయాణికుల అవసరాలు, అంచనాలకు అనుగుణంగా ఆలోచనాత్మకంగా రూపొందించారు. సౌకర్యం,సౌలభ్యం, సహజమైన అతిథి అనుభవాలపై తన దృష్టికి కట్టుబడి ఉంటూనే, భారత మార్కెట్‌కు ఈ బ్రాండ్ ఎలా అనుగుణంగా మారగలదో ఇది ప్రతిబింబిస్తుంది. ప్రత్యేకమైన డిఐవై దోసె స్టేషన్లను కలిగి ఉండే ఉచిత అల్పాహారంతో పాటు,కొత్త స్పార్క్ బై హిల్టన్ హోటళ్లు ప్రాంతీయ సేవా కేంద్రాలను అందిస్తాయి.వీటిలో సెల్ఫ్-సర్వ్ చాయ్ కార్ట్‌లు, ఎంపిక చేసిన ప్రదేశాలలో జిమ్,ఇన్-రూమ్ డైనింగ్ వంటి సౌకర్యాలు, అలాగే ఛార్జర్లు, బ్యాటరీలు, శీఘ్ర చిరుతిళ్ల వంటి నిత్యావసరాలతో నిండిన వెండింగ్ మెషీన్లు ఉంటాయి. ఈ సదుపాయాలన్నీ బస అంతటా ఇబ్బందులను తగ్గించి, మరింత సౌలభ్యాన్ని అందించేలా రూపొందించబడ్డాయి. డిజిటల్ చెక్-ఇన్, డిజిటల్ కీ, సేవా అభ్యర్థనల మద్దతు మరియు హిల్టన్ ఆనర్స్ యాప్ అనుసంధానాలు వంటి సాంకేతికత ఆధారిత ఫీచర్లు అతిథులకు మరింత నిరాటంకమైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి.

## డ్రైనేజ్ లీకేజీతో ప్రజలకు ఇబ్బందులు

వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** హస్మత్‌పేట్ డివిజన్‌లోని ముస్లీం బస్తీ మదర్సా ప్రక్క లైన్ ప్రాంతంలో డ్రైనేజ్ లీకేజీ కారణంగా మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని స్థానికులు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్‌కు సమాచారం అందించి అధికారులతో కలిసి లీకేజీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. డ్రైనేజ్ లీకేజీని అత్యవసరంగా మరమ్మతులు చేసి మురుగు నీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసు కోవాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్, ఇమ్రాన్, ఖాజా, మౌలానా, అజాం, సమద్, రషీద్, భవాని గౌడ్, శ్యాంసుందర్, రాజు, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టి పరిస్థితుల్లో గేట్ నిర్మాణం జరగనీయం

పెంజర్ల ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి,వార్డ్ సభ్యులు





**కొత్తూర్ జూన్ 26 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మండలం లోని పెంజర్ల గ్రామ శివారులో ప్రభుత్వ కల్వర్టు నుండి వరద నీరు వెళ్లకుండా పెద్ద ఎత్తున అక్రమంగా అడ్డుగా మట్టి పోసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెంజర్ల ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి,వార్డ్ సభ్యులు,స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వర్షాకాలంలో వరద నీరు సాఫీగా కిందకు వెళ్లేందుకు ప్రభుత్వ నిధులతో గత 30 ఏండ్ల క్రితం ఇక్కడ కల్వర్టును నిర్మించారు.అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్లే మూలమలుపు వద్ద గేటును ఏర్పాటు చేయవద్దని వారు అన్నారు.వానాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కల్వర్టుకు అడ్డుగా పోసిన మట్టిని తొలగించి తమకు న్యాయం చేయాలని పెంజర్ల ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి,వార్డ్ సభ్యులు, ఆర్ఐ ప్రేమ్ కుమార్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కట్టం రమాదేవి శేఖర్,మహబూబ్ జి, కమ్మరి వేదాంత చారి,షేక్ అర్బస్,మంద మాధవి శ్రీనివాస్, రాముట్ల రాములు,అనకాపల్లి మాధవి సహదేవ్,దేశాల శారద జైపాల్,తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ నబిన్ పర్యటనను విజయవంతం చేయాలి

బీజేపీ శ్రేణులకు జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణగౌడ్ పిలుపు



**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి) :** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. ఈ నెల 28న శంషాబాద్‌లో జరగనున్న బీజేపీ నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నూతన జిల్లా కార్యాలయాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి బిజెపి శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బూత్ అధ్యక్షులు, బీఎల్ఏ-2లు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌండ్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం పార్టీకి మరింత బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్‌లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై, అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే సమావేశంలో పాల్గొనాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# మాదిగలకు మందకృష్ణ మాదిగ చేసిన సేవలు వెలకట్టలేనిది

- మందకృష్ణ మాదిగ జన్మదిన ఘనంగా నిర్వహించాలి
- ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ

గంభీరావుపేట జూన్ 26 ( ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ మాట్లాడుతూ,
భారత దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి అట్టడుగు వర్గం అయిన మాదిగ జాతికి చదువు లేక ఉద్యోగం మరియు రాజ్యకీయ పదవులలో అవకాశాలు లేక వెనుకబడిపోయింది ఉన్న 15% శాతం రిజర్వేషన్ లో వర్గీకరణ తో పాటు ఆర్థిక శక్తి లేక చదువుకున్న ఒక్కరో ఇద్దరో ఉంటే వారికి కూడ ఉద్యోగ అవకాశాలు రాక కూలీలుగా మిగిలిపోయారు ఆర్థికవనరులు, చదువు లేక, భూమి లేక రాజకీయ లబ్ది పొందలేక మాదిగ జాతి అట్టడుగుకు నెట్టివేయబడింది ప్రతి పల్లెలో నివసిస్తున్న మాదిగ జాతి ప్రజలు ఎదురుకొంటున్న ఆర్థిక అసమానతలు, అవమానాలను, వెట్టిచాకిరీ చేసే కూలీలను చూసి తట్టుకోలేక జాతి కోసం 1994 సంవత్సరం జూలై 7 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఇదుముడి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఏర్పారచిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎన్నో ఒడిదోడుగులను ఎదురుకొని పలు రాజకీయ పార్టీలు మంద కృష్ణ మాదిగ గారిని ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసి దాడులకు పాల్పడిన, రాజకీయ పదవులు,ఆర్థిక వనరుల ఆశచూపిన తనను నమ్ముకున్న జాతి ఉప కులాల కోసం దేనికి తలొగ్గాక అలుపెరుగని పోరాటం ఆమరణ దీక్షలు చేసి దేశంలో ఎక్కువ జనాభా ఉన్న మాదిగలు యస్సి వర్గీకరణ లేక మాదిగ జాతి చదువులో, ఉద్యోగాలలో మరియు రాజకీయంగా వెనుక బడిందని కేంద్ర ప్రభుత్వాలు వేసిన పలు కమిషన్లు ఇచ్చిన నివేదికలే సాక్ష్యం అయన పోరాటానికి 32 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాట కృషికి కృతజ్ఞతలు తెలిపారు.
అవకాశాలు లేక వెనుకబడిన మన జాతి బిడ్డలూ ప్రతి పల్లెలో,ప్రతి గ్రామంలో అందరూ చదువుకోవాలని ఏ ఒక్కరు కూడ విద్య కు దూరం కాకూడదాని మన జాతి బిడ్డలూ అందరూ అక్ష్యరాష్యులుగా ఎదుగాలని ఎమ్మార్పీఎస్ నాయకులు గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం కు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు అని, కావున విద్య యొక్క ప్రాముఖ్యత ను ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ మరియు చదువుకున్న ఉద్యోగస్తులు, మేధావులు విద్యార్థులకు తెలిపి రాబోయే రోజులలో అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు.
వచ్చే నెల జులై 7 న ఎమ్మార్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం జెండా పండుగ మరియు గౌ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి 61 వ జన్మదినం కావున ఆయన ఒక్క కులానికే నాయకత్వం వహించలే ప్రతేక తెలంగాణ ఉద్యమానికి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిగ సమాజంతో మద్దత్తు తెలిపిన ఏకైక ఉద్యమ నాయకుడు




,సమాజంలో జరిగిన ప్రతి ఉద్యమానికి తన మద్దత్తు ఇస్తు సబ్బండా వర్గాలకు సామాజిక సమన్యాయ వేత్తగా, ఆరోగ్య శ్రీ రూప కర్తగా,వికలాంగులకు భరోసాగా వి హెచ్ పి ఎస్, స్థాపన, బి సి రిజర్వేషన్ కు మద్దత్తు, యస్సి & యస్ టి యాక్ట్ చట్టం మరింత ప్రతిష్టం, దళిత క్రైస్తావులకు రక్షణగా పోరాటం కావున మండలంలోని అన్ని గ్రామంలో జరిగే జన్మదిన వేడుకలలో అన్ని వర్గాల ప్రజలను గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు తప్పకుండ ఆహ్వానించి అంగరంగా వైభంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

## సర్పంచ్ ను పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నేత

మెట్‌పల్లి,జూన్ 26, ప్రజా జ్యోతి:
వేంపేట్ గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.
ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జువ్వాడి కృష్ణారావు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజాసేవలో



తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొంతెం రాజం, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి, తుమ్మల లింగారెడ్డి, తుమ్మల నరేందర్, వార్డు సభ్యుడు గోరుమంతుల రఘు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శైలేందర్ రెడ్డి,

ఎండపల్లి,జూన్ 26, ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా ఎండపల్లి, మండలం,ముంజంపల్లి గ్రామంలో కారోబార్ గా విధులు నిర్వహించిన సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఇటీవల అనారోగ్యంతో,మృతి చెందగా ఈ విషయాన్ని,వాకబు చేసిన రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యులు,తాజా మాజీ ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు.తాటిపర్తి శైలేందర్ రెడ్డి టిఎస్ఆర్ శుక్రవారం రోజున వెంటనే వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి. ప్రగడ సానుభూతి.తెలిపారు ,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి లింగారెడ్డి,మారేడుపల్లి సర్పంచ్ బాలసాని శారద మల్లేశం ,ఉప సర్పంచ్ మల్యాల విజయ,లక్ష్మణ్ ,వార్డ్ సభ్యులు , లక్కాకుల భూమయ్య, వ్యాల్య అనిల్ రెడ్డి,గంట రాజిరెడ్డి ,సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి ,బత్తుల శ్రీనివాస్,గర్వందుల వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నె జితేందర్ నేరెళ్ల బుచ్చయ్య, గుమ్మడి శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు,

## వేములవాడలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు ఎలాంటి కీడు,



అనర్థాలు కలగకుండా గ్రామదేవతలు, కులదేవతలకు ప్రతి ఏడాది బోనాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.
అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, చెరువులు నిండాలని, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బోనాల మహోత్సవంలో తమను భాగస్వాములను చేసిన ముదిరాజ్ కుల సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కారుణ్య నియామక ఉద్యోగులకు కౌన్సిలింగ్.. తల్లిదండ్రుల పోషణపై హెచ్చరికలు.

జగిత్యాల, జూన్ 26,(ప్రజాజ్యోతి). కన్న తల్లిదండ్రులను పోషిస్తామని అఫిడవిట్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు పొంది, అనంతరం వారిని నిర్లక్ష్యం చేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సర్వీసులో ఉండగానే మరణించిన తండ్రి లేదా తల్లి స్థానంలో, అలాగే అనారోగ్యంతో మెడికల్ ఇన్‌వాలిడేషన్ పొందిన ఉద్యోగుల స్థానంలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన కొందరు తమ తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో, వారి అభ్యర్థన మేరకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కేంద్రానికి శుక్రవారం జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లకు చెందిన వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న కొడుకులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను పోషించకపోతే సంబంధిత నియామక అధికారులైన జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తామని, అటువంటి సందర్భాల్లో



ఉద్యోగులపై సస్పెన్షన్‌తో పాటు డిస్మిస్ చేసే అవకాశముందని హెచ్చరించారు. అలాగే వృద్ధుల తల్లిదండ్రుల పోషణ చట్టం–2026 గురించి వివరించి, తల్లిదండ్రుల సంక్షేమం ప్రతి సంతానానికి బాధ్యత అని స్పష్టం చేశారు. కౌన్సిలింగ్ అనంతరం ఉద్యోగులు తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చూసుకుంటామని అంగీకరిస్తూ ఒప్పంద పత్రాలు సమర్పించి వారిని వెంట తీసుకెళ్లారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, పి.సి. హన్మంతరెడ్డి, వి. ప్రకాశ్ రావు, ఎం.డి. యాకూబ్, రాధ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జూన్ 28న పోలియో బూత్ డే 0-5 ఏళ్ల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

పెద్దపల్లి, ప్రతినిధి జూన్–26 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న 'బూత్ డే' నిర్వహిస్తున్నట్లు, ఆ తర్వాత 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల పంపిణీ కోసం జిల్లాలో 381 బూత్‌లు, 25 మొబైల్ టీమ్స్, 24 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు,



పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలను సేకరించాలని, ముఖ్యంగా వలస కూలీలు, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగంలో పనిచేసే వారి పిల్లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండే అవకాశం ఉన్నందున, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్ల వంటి రద్దీ ప్రదేశాలలో ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రయాణికులకు కూడా సేవలందించాలని, ఈ ప్రక్రియలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారుల సమన్వయం తప్పనిసరి అని, ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని,అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డయల్,యువర్ఎమ్మెల్యేకార్యక్రమంలో ప్రజలసమస్యలకు ప్రత్యక్ష స్పందన

వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.
వే టూ న్యూస్ ఎస్ ఎం ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రజల నుంచి నేరుగాఫోన్,కాల్స్,ద్వారాసమస్యలు, సూచనలు స్వీకరించారు. సంకెపెల్లి గ్రామానికి చెందిన 45 మందికి మీడ్ మానేర్ ప్రాజెక్టులో నిర్వాసితులైనవారికినష్టపరిహారంరాలేదనిఎమ్మెల్యేకువిన్నవించగాగతంలోనేనేనుముఖ్యమంత్రికి చెప్పగా వారు క్యాబినెట్లోచర్చించి జీవో అమలు చేయుటకు ఆదేశం ఇచ్చినారు త్వరలోనే 45మందికి నష్టపరిహారం వస్తుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలుఅడిగిన ప్రశ్నలకుజవాబులుచెప్పుచుగతంలోచేపట్టినప్రాజెక్టులకుఆగిపోయిన వాటికి323కోట్లతోపెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని అన్నారుయంగ్ఇండియాఇంటిగ్రేటెడ్,స్కూలుకు200కోట్లతోనిర్మిస్తున్నామని అన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు వివిధ అభివృద్ధి పనులకు వేములవాడ ఆలయరోడ్డువెడల్పుకార్యక్రమానికి800కోట్లరూపాయలువెచ్చించామని అన్నారు. విద్యా,వైద్యం,సాగునీరు,త్రాగు నీరు, కొరకు పోరాటం చేసిన నేను వాటినిపూర్తి చేయుటలోసఫలీకృతమవడంఆనందంగాఉంది నాపూర్వజన్మసుకృతమనిఅన్నారు. ప్రజలుఅప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడమే నా అ శయమనిమంత్రిపదవిపైఎలాంటి పదవిపైవ్యామోహంలేదనిఅన్నారు. నాకుఅప్పగించినబాధ్యత సక్రమంగానెరవేర్చడంకొరకునిరంతరం శ్రమిస్తు




న్నానని చెప్పారు పార్టీపరంగా,ముఖ్యమంత్రిఅప్పగించినబాధ్యతలునిర్వహించుచున్నాను మంత్రి పదవి కూర్పు పై పార్టీ ఆలోచన ముఖ్యమంత్రి ఆలోచనఎలాఉంటుందోవేసిచూడాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్న70 సంవత్సరాల్లో12మందిముఖ్యమంత్రులు 75 వేల కోట్లఅప్పుతో బహుళార్థ సాధక ప్రాజెక్టునిర్మించి రాష్ట్రఅభివృద్ధికితోడ్పడితే10సంవత్సరాలుఅధికారంలోఉన్నకేసీఆర్ ఎనిమిది లక్షల కోట్లఅప్పుతో రాష్ట్రాన్ని దివాలా తీయించారని అప్పులో నెట్టారని ప్రభుత్వ విప్ వేములవాడఎమ్మెల్యేవిమర్శించారు. నాడుప్రాజెక్టులనిర్మాణానికిప్రజల సంక్షేమానికిఅప్పుచేశారనికెసిఆర్ ఏం చేశారో చెప్పాలనిఅన్నారు
ప్రతిసమస్యనుశ్రద్ధగావిని,సంబం ధిత అధికారులతో సమన్వయం చేసిత్వరితగతినపరిష్కరిస్తామనిహామీఇచ్చారు. ప్రజలకుఅందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ప్రజలఅభిప్రాయాలకుప్రాధాన్యతనిస్తూప్రజాప్రభుత్వంపనిచేస్తోందనిపేర్కొన్నారు .

## పెద్దపల్లి రూరల్ ఎస్ఐ నాయిని మధూకర్‌కు మేరు సంఘం ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 26 ప్రజా జ్యోతి;
ఇటీవల పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాయిని మధూకర్ను మేరు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ




సందర్భంగా శాలువాతో సన్మానించి, ఆయన విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షుడు, రాష్ట్ర మేరు సంఘం కార్యవర్గ సభ్యుడు కీర్తి రాజయ్య మేరు పాల్గొని ఎస్ఐ నాయిని మధూకర్‌కు అభినందనలు తెలిపారు. ప్రజలకు నిష్పాక్షికంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.


## ఫిట్‌నెస్‌కు 'గో ఫిట్'.. యువతకు స్ఫూర్తిగా రఘురాం

- ఉద్యోగం చేస్తూనే ఆరోగ్య చైతన్యానికి శ్రీకారం
- ఐదు నెలల్లోనే యువతకు నమ్మకమైన వ్యాయామ కేంద్రంగా గుర్తింపు

సుల్తానాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి)
మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గిపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా యువతలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న వేళ.. వారికి ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తన వంతు కృషి చేయాలనే సంకల్పంతో సుల్తానాబాద్‌కు చెందిన కండలదీరుడు రఘురాం పూసల రోడ్డులో 'గో ఫిట్' పేరుతో ఆధునిక జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఐదు నెలల క్రితం ప్రారంభమైన ఈ జిమ్ ప్రస్తుతం పట్టణంతో పాటు పరిసర గ్రామాల యువతకు ఫిట్‌నెస్‌కు చిరునామాగా మారింది.
ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూనే యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిమ్‌ను ప్రారంభించినట్లు రఘురాం తెలిపారు. శరీర సౌష్టవం కోసం మాత్రమే కాకుండా ఆరోగ్య పరిరక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. రోజువారీ జీవితంలో కనీసం గంటపాటు వ్యాయామం చేయడం ద్వారా అనేక జీవనశైలి వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు.

**శాస్త్రీయ విధానంలో శిక్షణ**

గో ఫిట్ జిమ్‌లో సభ్యుల వయస్సు, శారీరక సామర్థ్యం, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. కండరాల



అభివృద్ధి, బరువు నియంత్రణ, శారీరక దృఢత్వం, స్టామినా పెంపు, ఫ్యాట్ లాస్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వ్యాయామంతో పాటు పోషకాహారం, జీవనశైలిలో పాటించాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు.

**ఉద్యోగార్థులకు ప్రత్యేక శిక్షణ**

పోలీసు, ఆర్మీ, పారామిలిటరీ, ఫైర్ సర్వీసులు తదితర యూనిఫాం ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన ఫిజికల్ ట్రైనింగ్‌ను కూడా అందిస్తున్నట్లు రఘురాం తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో సుల్తానాబాద్ యువత రాణించేలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు.

**ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం**

నేటి యువత ఎక్కువ సమయాన్ని మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లకే పరిమితం చేస్తూ వ్యాయామాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని రఘురాం ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామాన్ని నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. ఆరోగ్యమే నిజమైన సంపద అని, ఫిట్‌నెస్ కోసం వెచ్చించే సమయం జీవితానికి పెట్టుబడిగా భావించాలని అన్నారు

**తక్కువ ఫీజుతో ఆధునిక పరికరాలు,**

పరిశుభ్రమైన వాతావరణంలో శిక్షణ అందిస్తుండటంతో ఐదు నెలల వ్యవధిలోనే 'గో ఫిట్' జిమ్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవన విధానం వైపు నడిపిస్తున్న రఘురాం సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచుతూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ జిమ్ రానున్న రోజుల్లో మరింత మందికి ఉపయోగపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఇసుక కోసం ఎదురుచూపులు..

- మూడు రోజులుగా రవాణా బంద్..
- నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
- అధిక ధరల వసూళ్లపై ఆరోపణలు.. అక్రమ రవాణాపై అధికారుల కొరడా..!

సుల్తానాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండల పరివాహక ప్రాంతాల్లో ఇసుక రవాణా గత మూడు రోజులుగా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు ఇసుక అందుబాటులో లేక పనులను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పాటు రోజువారీ కూలీలకు కూడా ఉపాధి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజలకు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ వ్యయంతో ఇసుక అందించాలనే ఉద్దేశంతో సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్, గట్టపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి, గొల్లపల్లి గ్రామాల పరివాహక ప్రాంతాల నుంచి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లేందుకు వెసులుబాటు కల్పించింది. అయితే ఈ విధానం అమలులో అనేక అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గ అవసరాలకే ఇసుకను వినియోగించాల్సి ఉండగా, కొంతమంది వ్యక్తులు నిబంధనలను ఉల్లంఘించి ఇతర నియోజకవర్గాలకు, జిల్లాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా స్థానిక ప్రజలకు అవసరమైన సమయంలో ఇసుక అందక నిర్మాణ పనులు నిలిచిపోతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తున్నప్పటికీ, రవాణా పేరుతో ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీలకు మించి వసూలు చేయడంతో ఇల్లు నిర్మించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులు అదనపు భారం భరించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఇటీవల నిఘా మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న పలు ట్రాక్టర్లను అధికారులు పట్టుకుని సీజ్ చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ చర్యల నేపథ్యంలో గత మూడు రోజులుగా ఇసుక రవాణా పూర్తిగా నిలిచిపోయిందని తెలుస్తోంది.
అయితే ఈ అంశంపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.
ఇసుక రవాణా నిలిచిపోవడంతో ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర వ్యక్తిగత గృహ నిర్మాణాలు, చిన్నచిన్న నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయి.



నిర్మాణ సామగ్రి సిద్ధంగా ఉన్నప్పటికీ ఇసుక లేక పనులు ముందుకు సాగకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నిర్మాణ రంగంపై ఆధారపడిన మేస్త్రీలు, కూలీలు, ట్రాక్టర్ యజమానులు కూడా ఉపాధి కోల్పోతున్న పరిస్థితి నెలకొంది.
ప్రభుత్వం కల్పించిన ఉచిత ఇసుక విధానం అసలు లక్ష్యమైన సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పారదర్శకంగా అమలు చేయాలని, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూనే నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఆలస్యం కాకుండా వెంటనే ఇసుక రవాణాను పునరుద్ధరించి, నియంత్రణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మొహరం శాంతిని, ఐక్యతని పెంపొందిస్తుంది: మనిషా లక్ష్మి



**వైరా 26 ప్రజాజ్యోతి**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7వ వార్డులో నిర్వహించిన పవిత్రమైన మొహరం కార్యక్రమంలో తాజియాల త్యాగాలకు గుర్తుగా, సహనానికి ప్రతీకగా, మానవతా విలువలకు మార్గదర్శకంగా నిలిచే ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మీ మదన్‌లాల్ పాల్గొని మాట్లాడుతూ, మొహరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ 7వ వార్డు నాయకులు పనితి శాంతయ్య, 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య, ఏలూరు వెంకటేశ్వరరావు ఎస్.కె మౌలానా ఎస్ కే జానీ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులలో అక్రమంగా మట్టి తరలిస్తే సహించేది లేదు

- రైతులు తప్పకుండా అనుమతులు తీసుకోవాలి
- జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చెక్యామ్ల నిర్మాణాలతో సాగులోకి రానున్న మరింత ఆయకట్టు
- జిల్లా నీటిపారుదల సీఈ మంగళపూడి వెంకటేశ్వర్లు



**నేలకొండపల్లి , జూన్ 26 ప్రజాజ్యోతి:**
చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తే సహించేది లేదని జిల్లా నీటిపారుదల శాఖ సీ.ఈ. మంగళపూడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలం లోని కట్టుకాచారం లో జరుగుతున్న చెక్ డ్యామ్ నిర్మాణం పనులను శుక్రవారం పరిశీలించారు. అధికారులకు, కాంట్రాక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...చెరువులలో వాణిజ్యం కోసం ఎవరైనా మట్టి కావాల్సి వస్తే...ప్రభుత్వం కు రుసుం చెల్లించి అనుమతులు తీసుకుని మట్టి తీసుకెళ్లవచ్చునన్నారు. రైతులు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు తీసుకుని పొలాలకు తీసుకెళ్లవచ్చునన్నారు. కానీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారి పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చెరువులు, రిజర్వాయర్ లలో నీటి మట్టం పెంపొందించేందుకు మట్టి పూడిక తీత అవసరం అన్నారు. అందుకే నిబంధనల మేరకు మట్టి తరలించేందుకు అనుమతులు తీసుకుని రైతులు తరలించుకోవచ్చునన్నారు. జిల్లాలో రూ.15 కోట్ల తో కట్టుకాచారాం, సధాశివాపురం, పైనంపల్లి, ఊటవాగుతండా లలో చెక్ డ్యామ్ నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ ల వలన ప్రతీ చెక్ డ్యామ్ పరిధిలో కనీసం 2 వేల ఎకరాల వరకు సాగు విస్తీరణం పెరుగుతుందన్నారు. సాంకేతిక కారణాల తో నిలిచిన జక్కేపల్లి, జాన్పాడండా చెక్ డ్యామ్ లపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. వీటి వలన భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వచ్చే మే నాటికి చెక్ డ్యామ్ ల నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. నిర్మాణాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో నీటిపారుదల శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులను ఆగస్టు నాటికి భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చెక్ డ్యామ్ పరిశీలన లో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుబూరు దయాకర్రెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈఈ పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతిరూపం మోహారం

• సయ్యద్ మోహినుద్దీన్





**నేలకొండపల్లి, జూన్ 26 ప్రజాజ్యోతి:**
మోహారం పండుగ త్యాగానికి ప్రతిక అని బీజేపీ మైనారిటీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ అన్నారు. మొహరం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు పీర్ల పండుగను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోహారం నెల అనేది ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మరియు అత్యంత పవిత్రమైన నెల అయితే ఇది ఆనందంగా జరుపుకునే పండుగ కాదని అన్నారు మహ్మద్ ప్రవక్త మనుమడైన ఇమామ్ హుస్సేన్, కర్బాలా యుద్ధంలో చేసిన త్యాగానికి చిహ్నంగా ఈ మాసాన్ని సంతాప దినంగా, పవిత్రంగా భావిస్తారని అన్నారు,ఇస్లామిక్ నూతన సంవత్సరం ఇస్లామిక్ లూనార్ చంద్ర క్యాలెండర్ ప్రకారం మోహర్రం మొదటి నెల. దీనిని ఇస్లామిక్ నూతన సంవత్సరంగా పరిగణిస్తారని అన్నారు మొహర్రం పదవ రోజున ఆషూరా ఖానాలో కర్బాలా యుద్ధంలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన కుటుంబ సభ్యులు అధర్మాన్ని, అన్యాయాన్ని ఎదిరించి ప్రాణత్యాగం చేశారని అన్నారు,తెలుగు రాష్ట్రాల్లో మోహర్రంను 'పీర్ల పండుగ' అని పిలుస్తారని అన్నారు, ఈ సమయంలో పంజా పీర్ల ప్రతిమలులను ఊరేగింపుగా తీసుకెళ్తారని, సంతాపం ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరిస్తూ తమ దుఃఖాన్ని వ్యక్తపరుస్తూ సంతాపం జరుపుకుంటారని,ఈ మాసంలో, ముఖ్యంగా 10వ తేదీన ఆషూరా నాడు ప్రత్యేకంగా ఉపవాస దీక్షలు పాటిస్తారని అన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి

- పుస్తకాలు, యూనిఫాం పేరుతో అక్రమ దందాకు చెక్ పెట్టాలి
- సౌకర్యాలు నిల్... ఫీజులు ఫుల్
- ఏజెన్సీ విద్యా దోపిడీపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో వెంటనే స్పందించాలి
- అక్రమ ఫీజులతో ప్రజలను వేధిస్తే సహించేది లేదు : రేణుక అక్షర మహిళా మండలి



**మణుగూరు, జూన్ 26 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను జలగల్లా పట్టి పీడిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భారీగా స్కూల్ ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, బ్యాగులు, ఇతర విద్యా సామగ్రిని కూడా పాఠశాలల ద్వారానే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ తల్లిదండ్రులపై వేల రూపాయల అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రచార కరపత్రాల్లో మాత్రం అత్యాధునిక సౌకర్యాలు లేనివి ఉన్నట్లు చూపిస్తూ తల్లిదండ్రులను, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును అడ్డం పెట్టుకుని అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే గుర్తింపును కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని పేద, గిరిజన కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్వయంగా జోక్యం చేసుకుని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య సేవ కావాలి, వ్యాపారం కాదు అని హితవు పలికారు. పిల్లల భవిష్యత్తును పెట్టుబడిగా మార్చుకుని తల్లిదండ్రులను దోచుకునే విద్యా మాఫియాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. విద్యార్థుల నుంచి ఫీజులతో పాటు వివిధ కార్యక్రమాల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయం ఎదుట దశలవారీగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి.షబానా, బొడ్డు సౌజన్య, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, దేరంగుల సుజాత, బాడిష పార్వతి, లక్కింశెట్టి హేమలత తదితరులు ఉన్నారు.

## ఏకంగా 10ఏళ్లు సింగరేణిని దర్జాగా దోచుకున్నారు

• దొంగలు మళ్లీ కొత్త నాటకాలకు సిద్ధంగా ఉన్నారు • కార్మికులు మోసపోకండి ఐఎన్‌టియుసి



**సత్తుపల్లి జూన్26(ప్రజా జ్యోతి)**
సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు,సత్తుపల్లి ఏరియాలోని జేవిఆర్ఓసిలో గేట్ మీటింగ్‌లో ఏర్పాటు శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమానికి ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి,త్యాగరాజన్ హాజరైనారు. సత్తుపల్లి ఏరియాలోని జే వి ఆర్ ఓ సి లో పిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ముఖ్య అతిథులుగా హాజరైన సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి మరియు త్యాగరాజన్ గుర్తింపు సంఘం బి ఆర్ ఎస్ మరియు టీబీజీకేఎస్ పై విమర్శలు చేశారు. ముఖ్యంగా గుర్తింపు సంఘం వైఫల్యాలను కార్మికులకు అర్థమయ్యేలా వివరించారు. మాజీ మంత్రి హరీష్ రావు కోల్ బెల్ట్ ప్రాంతంలో బొగ్గు నిల్వల పేరుతో కొత్త నాటకం మొదలుపెట్టారని అన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి, దర్జాగా దోచుకున్నారని,గత ఎన్నికల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఓడిపోయినా బుద్ధి రాలేదని విమర్శించారు. అలాగే 10 ఏళ్లు గుర్తింపు సంఘంగా ఉండి వేలాది కార్మికుల మద్దతు పొందలేని వారు ఏ ముఖం పెట్టుకుని కార్మికుల దగ్గరకు వస్తున్నారని ప్రశ్నించారు. జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రితో, స్థానిక మంత్రులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల నియామక పత్రాలు, మెడికల్ బోర్డు పునరుద్ధరణ, కార్మికుల భద్రత, కొత్త బొగ్గు గనుల ప్రారంభం వంటి అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కార్మికుడు వాళ్ళ మాటలు విని మోసపోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్,సెంట్రల్ సెక్రెటరీ రావి నాగేశ్వ రావు,జాయింట్ జనరల్ సెక్రెటరీ క్రాంతి కుమార్, బ్రాంచ్ సెక్రటరీలు నాగ ప్రకాష్ మురళీకృష్ణ, పొట్టి కిరణ్,అశోక్ కుమార్, సుదర్శన్, షటక్ బాబు, దాసరి శ్రీను, పిట్ సెక్రటరీలు నాగేష్, శ్రీధర్, షణ్ముఖ చారి, డి ఎల్ ఆర్ కార్మిక నాయకులు సుభాని, శ్రీనివాస్, బాజీ, కార్యదర్శులు, బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతిఒక్కరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- డ్రగ్స్, మత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరం
- ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్
- డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908కు సమాచారం అందించాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్










**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, బాధ్యతగా కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం ఖమ్మం నగరం మమత రోడ్డు లోని వివిసి టాటా సర్వీస్ సెంటర్ నుంచి లాకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, పోలీస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తో కలిసి రన్ లో కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు పాల్గొని స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర చాల కీలకమని, యువతకు ఉపాధి కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే అప్రమత్తం కావాలని అన్నారు.యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని,మాదకద్రవ్యాలుమత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరమని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు.డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని,యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా దూరంగా ఉండాలని, తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యువత దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తునమన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1908 కు సమాచారం అందించాలన్నారు.మీ వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు.అనంతరం ప్రజలు, యువత,విద్యార్థులు, అధికారులతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు. తర్వాత "ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్స్" సెల్ఫ్ పాయింట్ వద్ద ఫోటోలు దిగడంతో పాటు సైన్ బోర్డు వద్ద సంతకాలు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు,అధికారులు, యువత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## ఆక్రమణపై బహిరంగ చర్చకు రావాలి

• ధీరావత్ పుష్పావతి



**నేలకొండపల్లి, జూన్ 26 ప్రజాజ్యోతి :**
తన కుటుంబం పై తప్పుడు ఆరోపణ లు చేస్తే సహించేది లేదని ధీరావత్ పుష్పావతి హెచ్చరించారు. మండలం లోని మంగాపురంతండా లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు... గ్రామంలో తన కుటుంబం భూ ఆక్రమణ చేసినట్లు కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తాను భూమి ఆక్రమణ జరిగినట్లు రుజువు చేయాలని సూచించారు. కొంత మంది రాజకీయం కోసం తమ పై' బురద చల్లుతున్నారని అన్నారు. సామాజిక సేవ తప్ప... ఆక్రమణలు, అన్యాయం తమకు తెలియదన్నారు. గ్రామంలో కొంత మంది రహదారి ని అక్రమించారని తాము జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిందుకు తమ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణ పై బహిరంగంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి ఆక్రమణల నుంచి అన్నింటిని తిరిగి ప్రభుత్వం కు ఇచ్చేలా ముందుకు వస్తే తానే ముందుంటానన్నారు. దీనికి తోడు మతాలను రెచ్చగొడుతూ... సోషల్ మీడియా లో అసభ్యంగా పోస్టులను పెడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా వాస్తవాలు వ్రాసినందుకు మీడియా పై తప్పుడు 'వ్యాఖ్యలు చేయటం బాధకరమని పేర్కొన్నారు. ఆరోపణలు చేసే వారికి చిత్తశుద్ధి ఉంటే ఆక్రమణల పై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సూచించారు. తమ కుటుంబం పై తప్పుడు ప్రచారం చేసిన వారి పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవానికి పోలీసుల ప్రత్యేక కార్యాచరణ

• డాగ్ స్క్వాడ్‌తో కూడిన ప్రత్యేక పోలీసు బృందం మండల వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి):**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్‌తో కూడిన ప్రత్యేక పోలీసు బృందం మండల వ్యాప్తంగా డ్రగ్స్ నిరోధక తనిఖీలు నిర్వహించింది. ప్రధాన కూడళ్లు, షాపులు, వ్యాపార సముదాయాలు, రద్దీ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కోసం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవల నంబర్ 112కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





# సంగారెడ్డి జిల్లాలో విషాదం

## పిడుగుపాటుకు యువకుడు మృతి, బాలుడికి గాయాలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామం లో ఒక్కసారిగా పిడుగు పడటంతో ఒకరు మృతి చెందగా, మరో బాలుడు తీవ్రంగా



గాయ ప డ్డాడు. వెంక టాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట అనిల్ ముదిరాజ్ (25) అనే యువకుడు గ్రామ శివారులో ఉన్న సమయంలో అకస్మాత్తుగా అతనిపై పిడుగు పడింది. పిడుగుపాటు ధాటికి అనిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మ ృతుడు చింతకుంట అనిల్ ముదిరాజ్ వయస్సు 25 సంవత్సరాలు గాయపడిన వారు అనిల్ పక్కనే ఉన్న మరో బాలుడు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, గ్రామస్తులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన బాలుడిని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతితో వెంకటాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అనిల్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫాం గెల కాసింది కోయడమే తరువాయి

## ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి కోతకు సిద్ధం

జహీరాబాద్, జూన్ 26(ప్రజా జ్యోతి న్యూస్)
సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 3500 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలను పెంచడం జరిగినది.



ఈ సంవత్సరము సుమారుగా 3వేల ఎకరాలలో తోటలను పెంచడానికి అధికారులు సిద్ధ చేయడం జరిగినది.ఇప్పుడు ఈ నెలలో సుమారుగా జిల్లా వ్యాప్తంగా 450 ఎకరాలు ఇప్పటికే ప్లాంటేషన్ చేయడం జరిగినది. సంగారెడ్డి జిల్లాలో 2023, 24,25 సంవత్సరంలో నాటిన ఆయిల్ ఫామ్ తోటలకు గెలలు రావడం జరిగింది. ఈ గెలలని మనం సెప్టెంబర్ నుంచి కోతకు సిద్ధం చేయడం జరిగింది. అందుకుగాను మొగుడం పల్లి మండలం గోవింద్ పూర్ దగ్గర గోద్రెజ్ వాళ్ళు కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. న్యాలకల్ మండల్ లో గంగ్వార్ దగ్గర కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నది. నాల్కల్ మండల రైతులు ఆయిల్ గెలలని గంగ్వార్ దగ్గర తీసుకొచ్చి తూకం వేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నది. శుక్రవారం హద్నూర్ గ్రామం లో రవి యొక్క పొలంలో ఆయిల్ ఫామ్ తోటలో ఉద్యన వన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతులకు



మీటింగ్ అవగాహన సదస్సు చేయడం జరిగినది. అవగాహన సదస్సులో న్యాల్కల్ మండల ఉద్యాన వన శాఖ అధికారి సిహెచ్ పండరి, జహీరాబాద్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ అని ఈ పంట పండించడం వలన రైతులకు చాలా లాభం జరుగుతుంది. ఇప్పుడు ఆయిల్ ఫామ్ గెలకు ఒక టన్నకు 23,500 రేటు ఉన్నది కాబట్టి చాలామంది రైతులు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3500 ఎకరాల్లు ఆయిల్ ఫామ్ పంటను వేయడం జరిగినదని మా మొదటి సంవత్సరంలో వేసిన అంటే మూడు సంవత్సరాల కింద వేసిన 500 ఎకరాలను మనకు సెప్టెంబర్ నుంచి కోతకు రావడం జరుగుతున్నదని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను వేసుకోవడం వలన రైతులు ఏ చీకుచింత లేకుండా సంవత్సరానికి లక్ష నుంచి రెండు లక్షల వరకు ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని తెలిపారు. అలాగే ఆయిల్ పంటలులో తీసుకోవలసిన జాగ్రత్తలు వేయవలసిన ఫెర్టిలైజర్స్ వారి పురుగు మందుల గురించి రైతులకు తెలియచేశారు. ఈ పంట ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వేయడం జరుగుతుందని మన జిల్లాలో కూడా ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి కొత్తగా రావడం జరుగుతుందని సెప్టెంబర్ నుంచి రైతులు ఆదాయాన్ని కల్లారా చూడగలుగుతారని తెలిపిన. శుక్రవారం హద్నూర్ గ్రామంలో రవి యొక్క ఆయిల్ ఫామ్ పంటల పొలంలో జరిగిన మీటింగ్ ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ పండరి మరియు గోద్రెజ్ యొక్క ప్రతినిధులు కొండలు రావు, నవదీప్ సూర్య తేజ,డ్రిప్ కంపెనీ నుంచి సాయి పటేల్ నవీన్ పాల్గొనడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ లబ్ధిదారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడ ?

## పేద కుటుంబాలకు సుమారు 22 వేల కోట్లు బకాయి పడ్డ ప్రభుత్వం

## ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

## పేద కుటుంబాలకు న్యాయం చేయాలి – పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జహీరాబాద్, జూన్ 26(ప్రజా జ్యోతి న్యూస్):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ప్రస్తుతం ఇస్తున్న ఆర్థిక సహాయంతో పాటు ప్రతి అర్హులైన వధువుకు తులం (10 గ్రాములు) బంగారం కూడా అందజేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఏహామీ కూడా అమలు చేయకుండ



కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడం సరైంది కాదు. డిసెంబర్ 2023 నుండి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అంచనా. ప్రస్తుతం ఒక్క తులం బంగారం ధర ప్రకారం. ఈ హామీని అమలు చేయడానికి సుమారు 22 వేల కోట్లు అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అంచనా, కేవలం పెండింగ్ నగదు సహాయానికే సుమారు ₹500 కోట్లకు పైగా, అదే తులం బంగారం హామీని కలిపితే మొత్తం సుమారు ₹1,225 కోట్ల వరకు అవుతుంది. జహీరాబాద్ నియోజకవర్గ పరిస్థితికి వస్తే సుమారు 5,000 దరఖాస్తులు నమో దయ్యాయి. వీటికి తులం బంగారం (ప్రస్తుత ధర ప్రకారం) సుమారు ₹72.50 కోట్లు అవుతుంది. అందువల్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి–షాది ముబారక్ లబ్ధిదారులకు తాము ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే లబ్ది పొందిన లబ్ధిదారులకు, కొత్త లబ్ధిదారులకు తులం, (10 గ్రాముల)బంగారం ఇచ్చి మాట నిలబెట్టుకోవాలిని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల విశ్వాసాన్ని నిలబెట్టుకో వాలంటే ప్రభుత్వం మాటలు కాదు, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

మొదటిపేజీ తరువాయి..

వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ



తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్–ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు–తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్‌గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా అందించే 'జన్ ధన్' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

మొదటిపేజీ తరువాయి..

స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అభ్యర్థన మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆయన్ను కేంద్ర సర్వీసుల నుండి రిలీవ్ చేసి మాతృ కేడర్‌కు పంపిన మరుసటి రోజే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సంజయ్ జాజుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రంలోనూ అత్యంత సమర్థుడైన అధికారిగా పేరుంది. 1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. గతంలో ఉమ్మడి ఏపీలో ఐటీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పనిచేసినప్పుడు నేటికీ ప్రజలకు అందుబాటులో ఉన్న విప్లవాత్మక డిజిటల్ సేవలైన మీసేవ , మున్సిపల్ పరిధిలో సౌకర్యం ప్రాజెక్టులను డిజైన్ చేసి అమలు చేసిన ఘనత సాధించారు. అంతేకాకుండా, గతంలో ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, విభజన తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రతినిధిగా పలు హోదాల్లో సేవలందించి క్షేత్రస్థాయి పరిపాలనపై తిరుగులేని పట్టు



సాధించారు.సంజయ్ జాజు గత 13 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్‌పై అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ , కేంద్ర సమాచార–ప్రసారాల శాఖ సెక్రటరీగా దేశ డిజిటల్, రక్షణ రంగాల విధాన నిర్ణయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు తిరిగి వచ్చే ముందు ఆయన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పనిచేయడం వల్ల దిల్లీ సర్కిళ్లలో గల ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న బలమైన నెట్‌వర్క్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడనుందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ తరుణంలో రేసులో జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి పలువురు సీనియర్ల పేర్లు వినిపించినప్పటికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాత్రం సంజయ్ జాజు వైపే మొగ్గు చూపారు. దీనికి ప్రధాన కారణం ఆయనకున్న క్లీన్ ఇమేజ్ , వివాదరహిత ట్రాక్ రికార్డ్. రాష్ట్రంలో గుణాత్మక మార్పులు, పాలనా సంస్కరణలు తేవాలని భావిస్తున్న రేవంత్ రెడ్డికి.. ఐటీ, డిజిటల్ పరిపాలనలో ఎక్స్‌పర్ట్ అయిన జాజు అయితేనే కరెక్ట్ అని భావించారు. అంతేకాకుండా, కేంద్ర నిధుల సాధనలోను, కేంద్ర–రాష్ట్రాల మధ్య పెండింగ్ జలవివాదాలు, విభజన సమస్యల పరిష్కారంలో జాజుకు దిల్లీలో ఉన్న సీనియారిటీ మరియు పట్టు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా మారుతుందని సీఎం గట్టిగా విశ్వసించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మాతృ రాష్ట్రానికి తిరిగి వస్తున్న సంజయ్ జాజుకు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించగానే పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. ఒకవైపు ఐటీ విజనరీగా, మరోవైపు కఠినమైన టాస్క్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న సంజయ్ జాజు.. రాబోయే రోజుల్లో తెలంగాణ బ్యూరోక్రసీని ఏ విధంగా లీడ్ చేస్తారనేది సచివాలయ ఉద్యోగ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

## 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారత్..

# సాధనే లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

పిలుపు మేరకు 2047 నాటికి డ్రగ్స్ రహిత భారత్ సాధనే లక్ష్యంగా పని చేయాలని ఇందుకు సాంకేతికత సాయంతో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రాలకు సూచించారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలు సరఫరా,విక్రయం చేసే వారిపై కఠినంగా మరియు జీరో టోలరెన్స్ గా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించిన హాట్ స్పాట్లను గుర్తించి కట్టుదిట్టమైన నిఘా ఉంచి కింగ్ పిన్ లను పెట్టుకోవడంతో పాటు వారికి సకాలంలో శిక్షపడేలా చూడాలన్నారు.ప్రత్యేక రోడ్డు మ్యాప్ ను రూపొందించుకోవడంతో పాటు కమ్యునిటీ పోలీసింగ్ ను మరింత పెంపొందించుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాలకు స్పష్టం చేశారు.అదే విధంగా మాదక ద్రవ్యాల సేవనం, సరఫరా, విక్రయాల వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని చెప్పారు. విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎపిలో ఇంఉఒఇ పోలీసు విభాగం ప్రత్యేక రాష్ట్ర స్థాయి మాదకద్రవ్య వ్యతిరేక దళం సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు.ఒకప్పుడు ఆంధ్ర–ఒడిశా సరిహద్దు గంజాయి ప్రాంతంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ నేడు మాదకద్రవ్యాల నియంత్రణ అమలులో జాతీయ స్థాయిలో ఒక ఆదర్శప్రాయమైన ప్రమాణంగా నిలిచిందని అన్నారు.

రైల్వే నెట్‌వర్క్ ద్వారా రాష్ట్రాల మధ్య జరిగే మాదకద్రవ్యాల రవాణాను అడ్డుకోవడానికి ప్రతి జిల్లాలో వారానికి మూడుసార్లు స్థానిక పోలీసులు,జీఆర్పీ, ఆర్‌పీఎఫ్,ఈగిల్ మరియు శునక దళాలను సంయుక్తంగా మోహరించి పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

ఈగల్ మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో ఒక ప్రత్యేకమైన, సురక్షితమైన డేటా సెంటర్‌ను నిర్వహించడంతో పాటు రాష్ట్ర మాదకద్రవ్యాల నిరోధక వ్యవస్థకు కేంద్రీకృత నిఘా కేంద్రంగా పని చేస్తోందని తెలిపారు.ఈవీడియో సమావేశంలో ఈగల్ చీఫ్ ఐజిపి ఆకె రవికృష్ణ,ఈగల్ ఎస్పి ఆపరేషన్స్ కెయం. మహేశ్వర రాజు, విశాఖపట్నం ఎన్సిబి ఎస్పి జెడి పంకజ్,ఎన్సిబి డిఎస్పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమితులు అయ్యారు. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలను కూడా కేటాయించింది. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు కాగా.. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించగా.. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. చేనేత, హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్‌కు ఆ శాఖలోనే మరికొన్ని అదనపు బాధ్యతలను కేటాయించగా.. అదే శాఖకు జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే.. హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళను,



తెలంగాణ రెడ్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీని నియమించారు. ఆర్అండ్‌బీ స్పెషల్ సెక్రటరీగా గంగాధర్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా టి.వెంకన్నను నియమించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన టూరిజం డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్‌ను నియమించారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రికి అడ్వైజర్ / ఎక్స్–అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం. 912 జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగించుకునేందుకు రిటైర్మెంట్ రోజే ప్రభుత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను విడిగా జారీ చేస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



# సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తుంగభద్ర అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. తెలంగాణకు ఆ రెండు ప్రాజెక్టుల నుంచి 15.9 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా, కేవలం 5 టీఎంసీలే చూపిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణకు రావాల్సిన వాటా కంటే తక్కువకు అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై ఓవైసీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, భాజపా ఐడీ కార్డు మాత్రమే కాదు, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల చెల్లుబాటుపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.

# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

మొదటిపేజీ తరువాయి..

ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు వర్తించవు

మొదటిపేజీ తరువాయి..

డినోటిఫైడ్ కమ్యూనిటీస్ ), షెడ్యూల్డ్ కులాల (రాజ)కు చెందిన వ్యక్తులు ఇస్లాం మతంలోకి మారినప్పటికీ, వారు 'బీసీ ముస్లిం' కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం కొనసాగించవచ్చని పేర్కొంది. అంతేకాకుండా, ప్రభుత్వం నోటిఫై చేసిన ఏడు ప్రత్యేక బీసీ ముస్లిం వర్గాలలో ఒకదానికి చెందిన సభ్యులుగా వారిని గుర్తిస్తూ కమ్యూనిటీ సర్టిఫికేట్లు జారీ చేయడానికి కూడా ఈ ఉత్తర్వు అనుమతించింది. తమిళనాడు ప్రభుత్వ భావన చట్టపరంగా మరియు భావనాత్మకంగా పూర్తిగా తప్పని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. “ఇస్లాం మతంలోకి మారిన వ్యక్తి వెనుకబడిన తరగతి ముస్లిం హోదాను పొందలేరని మేము నిర్ధారిస్తున్నాము. మతం మారిన వ్యక్తి కేవలం ఒక ముస్లిం మాత్రమే అవుతాడు, అంతే తప్ప ప్రత్యేక వర్గానికి చెందదు” అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ప్రత్యేక వెనుకబడిన ముస్లిం వర్గాలలో అన్సార్, దక్కనీ ముస్లింలు, దుబేకుల, లబ్బాయి, మాపిళ్ళ, షేక్, సయ్యద్ ఎవరైనా కొత్తగా మతం మారిన వారిని సభ్యునిగా పరిగణించడం సాధ్యం కాదని, అందువల్ల వారు ఆ వర్గం కింద రిజర్వేషన్లు పొందడానికి అర్హులు కారని కోర్టు తేల్చి చెప్పింది. జూలై 2008లో జారీ చేసిన ఒక ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా తమిళనాడులోని పైన పేర్కొన్న ఏడు ముస్లిం వర్గాలను ప్రత్యేక కేటగిరీలో చేర్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967